

ఏలూరు నగరం రామకోటిలో రూపుదిద్దుకుంటున్న భారీ మట్టి వినాయకుడు- 11లో

ఈనాడు
పశ్చిమగోదావరి

బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

పోలీసులకే మస్కా

సంఖ్యల్లేకుండా తప్పించుకుంటున్న వాహనచోదకులు

కొంతమంది వాహనచోదకులు పోలీసులకే మస్కా కొడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి.. దొరక్కుండా తప్పించుకుంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను చిత్రాల్లో బంధించి పోలీసులు అపరాధ రుసుములు వసూలు చేస్తున్నారు. ఇలాంటి వాటి నుంచి తప్పించుకోవడం కోసం కొంతమంది తమ వాహనాలకు సంఖ్యలే (నెంబర్లు) లేకుండా నడిపేస్తున్నారు.

భీమవరం

భీమవరం లక్ష్మీ థియేటరు కూడలిలో ఓ కానిస్టేబుల్ నిత్యం ట్రాఫిక్‌ను నియంత్రిస్తుంటారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాల చిత్రాలను కెమేరా ద్వారా బంధించి ఉన్నతాధికారులకు పంపుతారు. ఈ కూడలిలో ముగ్గురు యువకులు ఓ ద్విచక్రవాహనంపై దూసుకుపోతున్నారు. అక్కడ ట్రాఫిక్ నియంత్రించే కానిస్టేబులు వారి చిత్రం తీశారు. కానీ ఆ ద్విచక్ర వాహనానికి రిజిస్ట్రేషను సంఖ్య లేదు. ఆ వాహనం క్షణంలో మాయమైపోయింది. ఆ వాహనదారుడి వివరాలు తెలియ లేదు. ఓ ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణించడం ద్వారా నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు వేగంగా ఆ వాహనాన్ని నడిపి ఆ యువకులు రెండు తప్పులు చేశారు. కానీ వాహన వివరాలు తెలియక అపరాధ రుసుం నుంచి తప్పించుకోగలి గారు. ఇలా ఈ ఒక్కరే కాదు. అనేకమంది వాహనాలపై రిజిస్ట్రేషను సంఖ్యలు రాయడం లేదు. మరికొంతమంది స్పష్టంగా కనిపించేలా రాయడం లేదు. కొంతమంది సంఖ్యల బదులు తమ పేరు కాని, కుటుంబ సభ్యులు పేర్లుకాని రాస్తున్నారు. మరికొంతమంది (మిగతా 7లో)

- **జిల్లాలో 2016లో ట్రాఫిక్ పోలీసులు 3,27,307 వాహనాలకు రూ. 3,50,72,700 అపరాధ రుసుం వసూలు చేశారు. 95,725 వాహనాలకు అపరాధ రుసుం చిత్రాల ద్వారానే నిబంధనలు ఉల్లంఘించినందుకు జరిమానా వేశారు.**
- **2017లో 2,88509 వాహనాలకు 2,22,84,400 అపరాధ రుసుం విధించారు. అందులో 1,04,859 వాహనాలపై చిత్రాల ద్వారానే కేసులు నమోదు చేశారు.**

పోలవరం: లక్ష్యం దిశగా అడుగులు



పోలవరం ప్రాజెక్టు పనులు ఒక్కొక్కటిగా పట్టాలెక్కుతున్నాయి. ఇప్పటికే ప్రాజెక్టు పరిధిలో గేట్లు తయారీ పూర్తికాగా ఇదే సమయంలో ఇతర ప్రాధాన్య పనులను కూడా పూర్తిచేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిపై ప్రతి సోమవారం సమీక్ష చేస్తున్న నేపథ్యంలో పనులు వేగం పెంచడానికి సాధ్యమైనంత కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన గుత్తేదారుతో కలిపి ఆరు కంపెనీలు పోలవరం ప్రాజెక్టులో సేవలందిస్తుండగా తాజాగా మెగా ఇంజినీరింగ్ కంపెనీ కూడా దీనిలో చేరడానికి చర్చలు సాగుతున్నాయి. వీరు చేరితే ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యం వహిస్తున్న కంపెనీలు సంఖ్య ఏడుకు చేరనుంది.


ఈనాడు, ఏలూరు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైనవి స్పిల్‌వే, ఎర్త్‌కం ర్యాక్‌ఫిల్ డ్యాం పనులు. ఈ పనులన్నీ సవ్యంగా జరగడానికి అవసరమైనవి మట్టి, రాయి తవ్వకం పనులు. స్పిల్‌వే, స్పిల్ చానెల్ నిర్మాణం కోసం 7.56 కోట్ల క్యూబిక్‌మీటర్లు తవ్వకం పనులు చేయాల్సిఉండగా ఇప్పటికి 6 కోట్ల వరకూ పూర్తిచేశారు. మరో 1.56 కోట్లు క్యూబిక్‌మీటర్లు తవ్వకం పని మిగిలి ఉంది.


✸ స్పిల్‌వేకు ఎడమవైపు, అప్రోచ్‌ఛానెల్, పైలెట్ ఛానెల్ వైపు 2.99 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకం చేపట్టాల్సి ఉండగా 1.42 కోట్ల క్యూబిక్ మీటర్లు పూర్తయింది. మరో 1.57 క్యూబిక్ మీటర్ల తవ్వకం చేపట్టాల్సి ఉంది.

✸ మొత్తంగా మట్టి, రాయి తవ్వకం పనుల కింద 10.38 కోట్ల క్యూబిక్ మీటర్లు చేయాల్సి ఉండగా ఇప్పటికి 7.43 కోట్ల క్యూబిక్ మీటర్ల తవ్వకం పూర్తిచేశారు. మరో 2.95 కోట్ల (మిగతా 7లో)

మట్టి, రాయి తవ్వకం పనులు ఇలా (క్యూబిక్ మీటర్లలో)



కాంక్రీటు పనుల వివరాలు ఇలా (క్యూబిక్ మీటర్లలో)





నరసన్నపాలెంలో జరిగిన తెదేపా జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు సీతారామలక్ష్మి, వేదికపై మంత్రులు ప్రత్తిపాటి, కొల్లు రవీంద్ర, జవహర్, ఎంపీ మాగంటి బాబు, ఎమ్మెల్యేలు తదితరులు - 2లో

మంత్రిపై గూడెం నేతల ఫిర్యాదు!

- వివాదాన్ని పరిష్కరిస్తానన్న సీతారామలక్ష్మి
- సమన్వయ కమిటీలో పలు తీర్మానాల ఆమోదం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెంలో నిర్వహించిన తెదేపా జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో పలు సమస్యలపై అంతర్గతంగా చర్చించారు. తాడేపల్లిగూడెంలో దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావుపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, మున్సిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు (మిగతా 7లో)

సఖి కేంద్రాల ద్వారా మహిళలకు న్యాయ సహాయం

ఏలూరు ప్రభుత్వాసుపత్రి, న్యూస్‌టుడే: దగా పడ్డ, అన్యాయానికి గురైన మహిళలకు సఖి వన్‌స్టాప్ కేంద్రం ద్వారా న్యాయ సహాయాన్ని అందిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె. శైలజ అన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఉన్న సఖి వన్‌స్టాప్ కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భార్యభర్తలు గొడవలు పడి కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని.. ఆ తరహా కేసులు ఇక్కడకు వస్తే దంపతులతో పాటు ఇరు వర్గాల వారికి తగిన కౌన్సెలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. భార్యభర్తలు విడిపోతే పిల్లలు అనాథలవుతారని.. ఈవిషయాన్ని దృష్టిలో ఉంచుకొని చిన్నచిన్న పొరపాట్లు ఉంటే సర్దుబాటు చేసుకోవాలని.. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. పేద మహిళలకు అవసరమైన ఉచిత న్యాయసహాయాన్ని, సలహాలను అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం కౌన్సెలింగ్‌కు వచ్చిన మహిళతో, ఆమె పిల్లలతో మాట్లాడారు.

వెంకటాపురం సర్పంచికి తాఖీదులు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: పంచాయతీ పాలనలో ఆర్థిక, పాలనాపరమైన లావాదేవీల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీ సర్పంచి చెరుకూరి దీప్తిఉషకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పలు అంశాలపై స్థానికులు చేసిన ఫిర్యాదుల మేరకు జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. దీంతో ఏలూరు ఇన్‌ఛార్జి డీఎల్పీవో అపర్ణ మూడువారాలు పాటు పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గుర్తించిన అవకతవకలకు సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. ఈ నేపథ్యంలో సర్పంచికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లో నోటీసుకు సమాధానం ఇవ్వాలని.. లేని పక్షంలో సస్పెన్షన్ విధిస్తామని దానిలో పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయానికి కూడా నోటీసుల ప్రతి అందినట్లు సమాచారం.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్

24న జిల్లాకు అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ చేపట్టిన చైతన్యయాత్రను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ పరివార్, ఏజెంట్స్ అసోసియేషన్ గౌరవసలహాదారు, సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏలూరులో సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నిరసనగా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించిన చైతన్యయాత్ర 24న జిల్లాకు చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో జిల్లాకు చెందిన అగ్రిగోల్డ్ బాధితులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదే విధంగా ఈనెల 26న కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి. ఏసయ్య, నాయకులు ఎం. ప్రసాద్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే తెదేపా అజెండా!

ప్రతి ఇంటికీ ఏదో ఒక పథకం | రెండు నెలల్లో నిరుద్యోగ భృతి అమలుకు చర్యలు | ప్రతి పక్ష నేతగా జగన్ ఉండటం దురదృష్టకరం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంటే.. ప్రతిపక్ష నేత జగన్ అభివృద్ధి నిరోధకునిగా వ్యవహరిస్తున్నారని.. ఇలాంటి నేత మనకుండటం దురదృష్టకరమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. తెదేపా జిల్లా సమన్వయ కమిటీ సమావేశం కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేశారు. అనంతరం తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత ఎన్టీఆర్ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గ్రావిటీ ద్వారా పోలవరం ప్రాజెక్టు నుంచి 2018 చివరి కల్లా సాగునీరు అందిస్తామని చెప్పారు. ముంపు బాధితుల భూములకు మార్కెటు ధరను అనుసరించి పరిహారం ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతీఇంటికీ ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. నియోజకవర్గాల్లో స్థానికంగా ఉన్న వర్గ సమస్యలు, కార్యకర్తల ఇబ్బందులను తెలుసుకుని పరిష్కరించడం కోసం ప్రతినెలా జిల్లాలోని ఓ నియోజకవర్గంలో సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న వ్యక్తిని నడిరోడ్డుపై కాల్చినా ఫరవాలేదని ప్రతిపక్ష నేత అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పించను ఐదు రెట్లు పెంచినందుకా.. అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నందుకా, రుణ మాఫీ చేసినందుకో తెలపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి వరుస క్రమంలో అమలు చేస్తున్నారని తెలిపారు. మరో రెండు నెలల్లో నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు చెప్పారు. తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో గత ఎన్నికల్లోలాగే అన్ని స్థానాలు కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్నచిన్న విభేదాలు ఉంటే వాటిని చర్చించుకుని పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బూత్ కమిటీల ఏర్పాటును సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్ జవహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిపై జగన్ వ్యాఖ్యల వల్ల ప్రజల్లో వైకాపా మరింత దిగజారిపోయిందన్నారు. జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత జగన్ 2019లో ఉండేది ముఖ్యమంత్రి సీటులో కాదని, చంచల్‌గూడ జైలులోనని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని అన్నీ స్థానాల్లో తెదేపా అభ్యర్థులను గెలిపిస్తామని సమావేశం సాక్షిగా ప్రతిజ్ఞ పూనుతున్నట్లు ప్రకటించారు. పోలవరం నియోజకవర్గంలో సమావేశం నిర్వహించి విజయవంతం చేసినందుకు స్థానిక శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావును మంత్రి ప్రత్తిపాటి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరు ఎంపీ మాగంటి బాబు నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్, శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు, పీతల సుజాత, ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ అంగర రామమోహనరావు, రాష్ట్ర హస్తకళలు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాదు, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు జయవరపు శ్రీరామమూర్తి, ఏఎంసీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు, తెలుగు యువత అధ్యక్షుడు మాగంటి రామ్‌జీ, బోళ్ల రాజీవ్ పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి



సభకు హాజరైన తెదేపా శ్రేణులు

ఎంపీ మాగంటి ఆవేదన

ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారని, కాని కొందరు ఎన్నికల్లో గెలిచిన తరువాత సక్రమంగా పనిచేయడం లేదని ఏలూరు ఎంపీ మాగంటి బాబు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి వారిలో ఉందన్నారు. నామినేటెట్ పదవులు ఇవ్వడం ద్వారా వారిలో విశ్వాసం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విభేదాలతో ఒకరినొకరు విమర్శించుకోవడం వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కొందరు ప్రజాప్రతినిధులు కార్యకర్తల ఫోన్లకు స్పందించడం లేదనే ఆరోపణలు ఉన్నాయన్నారు. పోలవరం, చింతలపూడి ఎత్తిపోతల పథకాల నిర్మాణంతో ముంపునకు గురయ్యే భూములకు నష్టపరిహారం చెల్లించే విషయంలో కొందరు దళారుల వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు పార్టీ అధినేతతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు. తొలుత ఎంపీ బాబు సమావేశానికి దాదాపు 45నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. తెదేపా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడిన అనంతరం సభ ముగియకుండానే ఆయన తిరిగివెళ్లిపోయారు. సభ అనంతరం అంతర్గతంగా నిర్వహించిన సమన్వయ సమవేశంలో కూడా ఆయన పాల్గొనలేదు.



గొల్లలకోడేరులో మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజరు తాతారావు

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర ఉత్పత్తులు

గొల్లలకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే ఉత్పత్తులతో ప్రతి కుటుంబం ఆరోగ్యకరంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజరు బి. తాతారావు అన్నారు. గొల్లలకోడేరులో మంగళవారం చంద్రన్న రైతు క్షేత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ పంటల సాగులో రసాయనిక, క్రిమి సంహారక మందుల వాడకం వల్ల వాటి ప్రభావం మనం తినే ఆహారంపై పడుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో ఎలాంటి పురుగు మందుల అవశేషాలు లేని ఉత్పత్తులను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏ ఎన్. శ్రీనివాసరావు, ఏవో జయవాసుకి, ఏఈవో సంధ్య, ఎంపీఈవోలు మధు, సూర్య, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెతో మూతపడిన బ్యాంకులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏఐబీఈఏ, యూఎఫ్‌బీయూ తదితర సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలో బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మె నిర్వహించారు. ఏలూరు ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు ప్రధాన శాఖల వద్ద ఉద్యోగులు ఆందోళనలు నిర్వహించారు. ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించుకోవాలని, బ్యాంకుల ద్వారా కార్పొరేట్ సంస్థలకు ఇచ్చిన రుణాలను పూర్తిగా వసూలు చేయాలని, బ్యాంకులను విలీనం చేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఉద్యోగుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం, సీపీఐ, సీఐటీయూ నాయకులు బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. సమ్మె కారణంగా బ్యాంకులు మూతపడటంతో జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ. 200 కోట్లమేర ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయి. ఆయా సంఘాల నాయకులు కె. శ్రీనివాసరావు, డీఎన్‌వీడీ ప్రసాద్, జి. నరసింహారావు, పి. కిషోర్, బండి వెంకటేశ్వరరావు, కేజేఎస్ సత్యనారాయణ, వి. కిషోర్‌కుమార్ తదితరులు ఏలూరులో నిర్వహించిన ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ఏలూరు ఎస్‌బీఐ ప్రధాన శాఖ వద్ద నినాదాలు చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు



ఏలూరు ఆంధ్రాబ్యాంకు ప్రధాన శాఖ వద్ద ఉద్యోగుల నిరసన

తీగటూయులలు!

గాలివీచినా.. వానొచ్చినా తీరంలో తిమిరమే
యమపాశాల్లా కాలం చెల్లిన విద్యుత్తు తీగలు



వేములదీవిలో చేతికి అందేంత ఎత్తులో ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

కాలం చెల్లిన విద్యుత్తు తీగలు యమపాశాల్లా మారుతున్నాయి. తరచూ తెగిపడుతూ ప్రజలు, పశువులను బలి తీసుకుంటున్నాయి. పలుచోట్ల ఒరిగిన స్తంభాలకు తోడు ఉయ్యాల్లా ఊగుతున్న తీగలు ప్రజలను భయపెడుతున్నాయి. చిన్నపాటి గాలి వీచినా, వానొచ్చినా తెగిపడుతుండటంతో అంధకారం అలుముకుంటోంది. జిల్లాలోని తీర ప్రాంతాల్లో కాలం చెల్లిన తీగలతో ప్రజలు వెతలు ఎదుర్కొంటుంటే.. వాటికి మరమ్మతులు చేయడం సిబ్బందికి ఇరకాటంగా మారుతోంది. తీగలు మార్చకపోతే జరిగే అనర్థాలకు హద్దులే ఉండవని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

2013 నుంచి 2016 వరకు జిల్లాలో జరిగిన ప్రమాదాలను పరిశీలిస్తే..

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు	పరిహారం (రూ.లక్షల్లో)
2013-14	10	3	1	29.81
2014-15	13	4	1	31.54
2015-16	9	2	1	08.6

తూర్పుతాళ్లు, న్యూస్‌టుడే

జిల్లాలో 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాలు 221, 132 కేవీ 8, 220, 400 కేవీలు ఒక్కొక్కటి ఉన్నాయి. విద్యుత్తు విభాగాలు(సెక్షన్లు) 957 ఉన్నాయి. జిల్లాలో 452 మంది జేఎల్‌ఎంలు, 488 మంది ఏఎల్‌ఎంలు, 440 మంది లైన్‌మెన్ల అవసరం ఉండగా 20 నుంచి 30 శాతం కొరత ఉంది. జిల్లావ్యాప్తంగా సుమారు 12, 68, 194 గృహ, వ్యాపార, వ్యవసాయ, పంచాయతీ తదితర సర్వీసులు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో విద్యుత్తు సిబ్బంది అసంఘటిత కార్మికుల సాయంతో సేవలందిస్తున్నారు. జిల్లాలో వేల కిలోమీటర్ల మేర తీగలు విస్తరించి ఉన్నాయి. వీటిలో 40 ఏళ్లకు పైబడి మార్చాల్సిన విద్యుత్తు తీగలున్నా నేటివరకు అధికారులు ఆలోచనే చేయడం లేదు. సమస్య వచ్చినప్పుడు ఎంత వరకు తీగలు తెగిపడతాయో అక్కడివరకు అతుకులేసి సరిచేస్తున్నారు. జిల్లాలోని తీర ప్రాంతాల్లో 40 ఏళ్లుగా తీగలే మార్చనేలేదు. ఇటీవల కొంత మేరకు అక్కడక్కడ మార్చారు. సుమారు వెయ్యి కిలోమీటర్ల తీగలు మార్చాల్సి ఉందని అంచనా. వేలాది కిలోమీటర్ల మేరకు తీగలు సరిచేయాల్సి ఉందని పలువురు అధికారులు అంటున్నారు. ఇటీవల పాత వాటి స్థానంలో చాలా చోట్ల కొత్త విద్యుత్తు స్తంభాలు వేశారు. ఇంకా స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు.

నిబంధనలు గాలికి..

ప్రతి విద్యుత్తు పరికరం జీవితకాలం 25 ఏళ్లుగా నిర్ణయిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే తీగలను 25 ఏళ్లకోసారి మార్చాల్సిన ఆవశ్యకత ఉంది. అయితే జిల్లాలో 40 ఏళ్లకు పైబడి మార్చని తీగలు వేల కిలోమీటర్లు విస్తరించి ఉన్నాయి. ఎల్‌టీ తీగ 34 స్క్వేర్ ఎంఎం, హెచ్‌టీ తీగ 55 స్క్వేరు ఎంఎం ఉంటుంది. ఎల్‌టీ వైర్లలో 40 ఆమ్స్ దాటకూడదు. కానీ ఒక్కోసారి 100 ఆమ్స్ దాటుతోంది. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ (నియంత్రిక)పై అధిక లోడు పడుతున్నా అధికారులు దృష్టిసారించడం లేదు. ఫలితంగా తీగ జీవిత కాలం దెబ్బతిని తెగిపోతోంది. మరోవైపు నాసిరకం పరికరాలు ఉపయోగిస్తున్నందున చిన్నపాటి గాలికే తీగల సామర్థ్యం తగ్గి తెగిపడుతున్నాయి. తక్కువ ఓల్టేజీ విద్యుత్తు తీగలు తెగితే నియంత్రిక వద్ద ఫీజు ట్రిప్ కావాలి. ట్రిప్ అవుతున్న సందర్భాలు ఎక్కువగా ఉండటంతో సిబ్బంది వాటిని గట్టిగా బిగించి కడుతున్నారు. ఫలితంగా తీగలు తెగిపడినా ట్రిప్ కాకపోవడంతో విద్యుత్తు సరఫరా అవుతోంది. ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది.



వేములదీవిపడమర పంచాయతీ వద్ద అస్తవ్యస్తంగా ట్రాన్స్‌ఫార్మర్ తీగలు, ఫ్యూజు క్యారియర్లు



విద్యుత్తు ప్రమాదంలో మృతి చెందిన గేదెలు

కిందకు వేలాడే తీగలు

విద్యుత్తు స్తంభానికి- స్తంభానికి ఎల్‌టీ వైర్లు 30 మీటర్లు, పొలాల్లో అయితే 60 మీటర్ల దూరం ఉండాలి. ఈపరిస్థితి ఎక్కడా కానరావడం లేదు. పొలాల్లో ఏకంగా ఒక్కో స్తంభానికి- స్తంభానికి 80 - 100 మీటర్ల దూరం ఉంటోంది. ఫలితంగా తీగలు సాగిపోతున్నాయి. వాతావరణం కూడా తీగల సామర్థ్యంపై ప్రభావం చూపుతోంది. 40 డిగ్రీల దాటిన ఉష్ణోగ్రతలతో ఈ సమస్య తెరపైకి వస్తోంది. ఏదేమైనా పొలాలతో పాటు నివాసాల వద్ద విద్యుత్తు తీగలు ఉయ్యాల- జంపాల అన్న విధంగా కనిపిస్తున్నాయి. చేతికి అందే ఎత్తులో వేలాడుతుండటంతో పొలాల్లో అన్నదాతలు, నివాసాల వద్ద ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాకాలంలో స్తంభాలు మరింత ఒరిగిపోయి తీగలు నేలను తాకుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ఇటీవల విద్యుదాఘాతం కారణంగా కాలిపోయిన విద్యుత్తు మీటర్లు

తీరం.. నిత్యం తిమిరం

జిల్లాలోని తీర ప్రాంత నరసాపురం నియోజకవర్గంలో గాలేసినా, వానొచ్చినా నిత్యం తిమిరమే. నలభై ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన విద్యుత్తు తీగలు దెబ్బతిని తెగిపడుతున్నాయి. విద్యుత్తు సరఫరాలోనూ వ్యత్యాసం ఎక్కువగా ఉంటోంది. నివాసాల చెంత చేతికందేంత ఎత్తులో తీగలు కనిపిస్తున్నా నేటికీ వాటిని సరిచేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో ఇటీవల విద్యుత్తు సమస్య ప్రజలను నిత్యం వేధిస్తోంది. రోజుల తరబడి చీకటి రాత్రులు గడపాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. విద్యుత్తు సమస్యలు తలెత్తి నివాసాల్లోని పలు ఎలక్ట్రానిక్ వస్తువులు నాశనం అవుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు.

ఇటీవల నరసాపురం మండలం చామకూరిపాలెంలో విద్యుత్తు తీగలు తెగిపడి సరఫరా నిలవక పోవడంతో రెండు పాడి గేదెలు మృత్యువాత పడ్డాయి.

నరసాపురం మండలం మర్రితిప్పలోని పంట కాల్వ పక్కన విద్యుత్తు తీగ తెగిపడి మూడు గేదెలు మృతిచెందాయి. వెంటనే అక్కడి యువకులు స్పందించడంతో ప్రాణ నష్టం తప్పింది.

రెండు రోజుల కిందట తూర్పుతాళ్ళలో సాగిన తీగలపై ఆకు పడటంతో వైర్లు కలిసిపోయి 10 ఇళ్లలో విద్యుత్తు మీటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి.

కానరాని ఏబీ స్విచ్‌లు

విద్యుత్తు సమస్యలు తలెత్తినప్పుడు ఉపకేంద్రం పరిధిలో మొత్తం విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయకుండా మరమ్మతులు చేసే ప్రాంతంలోని లైన్లను సరఫరా నిలుపుదల చేయడానికి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏబీ స్విచ్‌లు ఏర్పాటుచేయాలి. ఇవి చాలాచోట్ల కానరావడం లేదు. దీంతో చిన్నపాటి సమస్యకు విద్యుత్తు సరఫరా నిలిచిపోతోంది.

తీరంలో వేధిస్తున్న సిబ్బంది కొరత

తీరప్రాంతంలో విద్యుత్తు తీగలకు కాలం చెల్లిపోవడంతో పాటు సిబ్బంది కొరత వేధిస్తోంది. ఇక్కడి చాలా గ్రామాల్లో లైన్‌మెన్‌లు లేకపోవడంతో సమస్య మరింత జఠిలంగా మారుతోంది. కొన్ని గ్రామాల్లో ఉన్నా ఉపయోగం లేని పరిస్థితి. ఈకారణంగా రాష్ట్రంలో 24 గంటలూ విద్యుత్తు సరఫరా ఉన్నా ఈ ప్రాంతాల్లో మాత్రం అంధకారం అలుముకుంటోంది.

సమస్య తలెత్తకుండా చర్యలు

సబ్ డివిజన్ పరిధిలో లోవోల్టేజీ సమస్య లేకుండా 18 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం. పలుచోట్ల ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే తీగలు శిథిలావస్థకు చేరిన చోట కొత్త తీగలకు ప్రతిపాదనలు చేశాం.

- ఎస్‌వీ హేమంతకుమార్, నరసాపురం విద్యుత్తుశాఖ ఏడీ



ముఖాముఖీలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఝాన్సీరాణి

ప్రత్యేక యాప్ ద్వారా స్వయం ఉపాధి సోపానం దరఖాస్తుదారుల హాజరు

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రస్తుతం జరుగుతున్న స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీల్లో పాల్గొనే దరఖాస్తుదారుల హాజరును ప్రత్యేక యాప్ ద్వారా తీసుకుంటున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఝాన్సీరాణి తెలిపారు. ఈ విధానాన్ని జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆకివీడు ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ముఖాముఖీలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి మాట్లాడుతూ హాజరుకు యాప్ వినియోగించడం వల్ల ముఖాముఖీల వివరాలను ఏరోజుకారోజు ఆన్‌లైన్ చేయడంతో పాటు లబ్ధిదారుల ఎంపిక కూడా పారదర్శకంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది 9,252 మందికి రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గతేడాది 6358 మంది లక్ష్యంకాగా గతంలో లబ్ధిపొందని వారికి కూడా ఈ ఏడాది అవకాశం కల్పించినట్లు వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూపతిరాజు తిమ్మరాజు, బొల్లా వెంకట్రావు, మద్దా నరేష్, జడ్పీటీసీ సభ్యురాలు మన్నే లలితాదేవి, ఎంపీడీవో శ్రీనాథ్‌నాయిని, ఈవోపీఆర్డీ నరసింహరాజు, కార్యాలయ పర్యవేక్షకుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలి

దెందులూరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరకులు పంపిణీ చేయాలని ఎంపీపీ పప్పల సుశీల అన్నారు. దెందులూరు తహశీల్దారు కార్యాలయంలో మండల స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం తహశీల్దారు సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరకులకు వచ్చినప్పుడు నగదు రహితం సాధ్యం కానప్పుడు నగదు తీసుకుని సరకులు ఇవ్వాలని సూచించారు. వారిని ఒకటికి రెండు సార్లు తిప్పవద్దన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు ముమ్మడి సక్కుకుమారి మాట్లాడుతూ విజిలెన్స్ సమావేశాలకు ఎంఈవో, ఐసీడీఎస్ సీడీపీవోలను ఆహ్వానించాలన్నారు. పాఠశాలలు, అంగన్ కేంద్రాలకు బియ్యం సక్రమంగా చేరుతున్నదీ లేనిదీ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీలర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పప్పల సుశీల

ఉచిత వైద్య శిబిరం

విజయరాయి(పెదవేగి)న్యూస్‌టుడే: విజయరాయిలో దుర్గాతేజ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి వారు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విజయరాయి, రాట్నాలకుంట, రాయన్నపాలెం, నడిపల్లి, జగన్నాధపురం తదితర గ్రామాల నుంచి సుమారు 500 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచి డి.సరోజిని అనంతరామ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నీరు...వ్యాధుల తేరు

అరక్షిత నీటితో ఆందోళన


నేరుగా చెరువులో నీరు సరఫరా

మల్కాపురం (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: పల్లెల్లో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. ప్రజలకు శుద్ధి చేసిన రక్షిత నీరు కరవవుతోంది. శుద్ధి చేయని నీరే ప్రజలకు నేరుగా సరఫరా అవుతోంది. ముఖ్యంగా కృష్ణా, గోదావరి కాలువల పరిధిలోని గ్రామాల్లో ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. శుద్ధి చేయని నీటిలో ఈకొలై, క్లబ్సెల్లా, సుడోమోనసా ఎరోజినస వంటి ప్రమాదకరమైన సూక్ష్మజీవులు, పలురకాల రోగ కారక వైరస్‌లు, పురుగులు, లార్వాలు ఉంటాయి. వీటి వల్ల అతిసారం, టైఫాయిడ్, అమీబియాసిస్, విరేచనాలు, గ్యాస్ట్రైటిస్, కడుపు ఉబ్బరం, అజీర్ణం, రక్తహీనత, పేగుసంబంధిత వ్యాధులు సంభవించే అవకాశం ఉంటుంది. ఇవి సంభవించకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటి చెరువుల్లో నీటిని ఫిల్టరుబెడ్లు ద్వారా శుద్ధి చేసి ఆ నీటిని సంప్‌లో నింపి దాని ద్వారా ఓవరహెడ్‌ట్యాంకులోకి ఎక్కించి క్లోరినేషన్ చేయించిన నీటిని ప్రజలకు సరఫరా చేయాలి. కానీ క్షేత్రస్థాయిలో ఈ విధమైన ప్రక్రియ పడకేస్తోంది. శుద్ధి చేయని నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారు. మరమ్మతుల పనుల్లో నాణ్యత లోపం వల్లే ఫిల్టర్‌బెడ్లు తరచు మరమ్మతులకు గురవుతున్నాయి.

దెందులూరు నియోజకవర్గం పరిధిలోని ఏలూరు, పెదపాడు, దెందులూరు మండలాల్లో గోదావరి, కృష్ణా కాలువల పరిధిలో సుమారు 50కి పైగా గ్రామాల్లో మంచినీటి చెరువుల్లో నీటిని ఫిల్టర్‌బెడ్లు ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. వీటితో పాటు మూడు చోట్ల సీపీడబ్ల్యుస్కీంల ద్వారా మంచినీటి చెరువుల్లో నీటిని ఫిల్టర్‌బెడ్లు ద్వారా ఫిల్టర్ చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. కృష్ణా, గోదావరి కాలువల్లో నీరు కలుషితమవుతోంది. ఈ నీటినే మంచినీటి చెరువుల్లో నింపుతున్నారు. కలుషిత నీటిని ఫిల్టర్‌బెడ్లు ద్వారా ఫిల్టర్ చేసే క్రమంలో ఫిల్టర్‌బెడ్లు తరచు మరమ్మతులకు గురవుతున్నాయి. లక్షలాది రూపాయలు వ్యయంతో మరమ్మతులు చేసిన ఫిల్టర్‌బెడ్లు ఏడాదికే మళ్లీ మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో పంచాయతీలకు ఫిల్టర్‌బెడ్లు నిర్వహణ భారంగా మారటంతో పాటు ప్రజలకు రక్షిత నీటిని సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంటోంది. మంచినీటి చెరువులో నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారు. ఇది గుర్తించిన గ్రామీణ ప్రాంతాల ప్రజలు అలా నేరుగా నీరు సరఫరా చేయటాన్ని ప్రశ్నిస్తున్నారు. తద్వారా తాము అనేక వ్యాధుల బారిన పడే పరిస్థితి ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు మండలం మల్కాపురంలో ఫిల్టర్‌బెడ్లు పనిచేయక పోవటంతో బురదనీటిని సరఫరా చేస్తున్నారని స్థానికులు ఇటీవల గ్రామంలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదే విధంగా చాటపర్రు, శ్రీపర్రు, కాట్లంపూడిలో కూడా నీటిని ఫిల్టర్ చేయకుండా ప్రజలకు నేరుగా సరఫరా చేస్తున్నారు. శ్రీపర్రు శివారు మహేశ్వరపురం సీపీడబ్ల్యుస్కీంనకు సంబంధించిన ఫిల్టర్‌బెడ్లు తరచు మరమ్మతులకు గురవుతుండటంతో అక్కడా కూడా నీరు సరిగా ఫిల్టర్ కావటంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్కీం ద్వారా సరఫరా చేసే నీటిలో క్లోరినేషన్ చేయటం లేదనే స్థానికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఫిల్టర్ బెడ్లు సక్రమంగా పనిచేయక నీరు సరిగా శుద్ధి కావటం లేదని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిల్టర్‌బెడ్లు పనులు నాణ్యతతో చేపట్టి తరచు మరమ్మతులకు గురికాకుండా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.


మరమ్మతులకు గురైన ఫిల్టర్‌బెడ్లు

ఫిల్టర్ చేసిన నీటి సరఫరాకు చర్యలు

కాలువల్లోని నీటిలో బురద వల్ల ఫిల్టర్ బెడ్లు తరచు మరమ్మతులకు గురవుతున్నాయి. సరిగా పనిచేయని చోట మరమ్మతులు చేసి ప్రజలకు రక్షిత నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. మల్కాపురం, చాటపర్రులలో ఫిల్టర్‌బెడ్లు మరమ్మతుల పనులు జరుగుతున్నాయి. ఎక్కడా కూడా నీరు ఫిల్టర్ చేయకుండా నేరుగా సరఫరా చేయకూడదు. మిగతా గ్రామాల్లోని ఫిల్టర్‌బెడ్లు కూడా పరిశీలించి మరమ్మతులు చేయాల్సి వస్తే చర్యలు తీసుకుంటాం

- మురళీకృష్ణ, ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్

బ్యాంకుల సమ్మెతో ఇబ్బందులు


దెందులూరు, కొవ్వలి, గోపన్నపాలెం(దెందులూరు)న్యూస్‌టుడే: బ్యాంకర్ల సమ్మెతో మండలంలోని దెందులూరు, కొవ్వలి గోపన్నపాలెంలోని బ్యాంకులు మంగళవారం పనిచేయ లేదు. బ్యాంకర్ల సమ్మె విషయం తెలియని ఖాతాదారులు బ్యాంకులకు వచ్చి తిరిగి వెళ్లారు. కొవ్వలిలోని ఆంధ్రాభ్యాంకు, దెందులూరులోని ఇండియన్ బ్యాంకు, గోపన్నపాలెంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులు ఉదయం నుంచీ పనిచేయలేదు.



మూతపడిన దెందులూరు ఇండియన్ బ్యాంకు

సెయింట్ జోసఫ్ దంత వైద్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

దుగ్గిరాల(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం దుగ్గిరాలలోని సెయింట్ జోసఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తిరుపతిలో జరిగిన పోటీల్లో ప్రతిభను చాటి బహుమతులు పొందారు. ఈ నెల 17, 18 తేదీల్లో తిరుపతిలోని పద్మావతి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో 27వ నర్సింగ్ స్టూడెంట్ అసోసియేషన్ బియన్నియల్ సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాష్ట్రంలోని 132 కళాశాలలు నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో బీఎస్సీ నర్సింగ్ నాలుగో సంవత్సరం విద్యార్థి గౌతమ్ పర్సనాలిటీ డెవలప్‌మెంటులో మొదటి బహుమతి పొందారు. 100 మీటర్ల పరుగులో నాలుగో సంవత్సరం విద్యార్థి లక్ష్మణ్ ద్వితీయ బహుమతి సాధించాడు. జావెలిన్ త్రోలో నాలుగో సంవత్సరం విద్యార్థి దాసు ద్వితీయ బహుమతి పొందాడు. డిస్కస్‌త్రోలో మూడో సంవత్సరం విద్యార్థి నాగదుర్గారావు ద్వితీయ బహుమతి సాధించాడు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ అమృతరాజు, ప్రిన్సిపాల్ జి.దేవి, సిబ్బంది అభినందించారు.


పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ఫాదర్ అమృతరాజు

కాంప్లెక్స్ ఎరువులను దమ్ములోనే వేయాలి

కొత్తగూడెం(దెందులూరు)న్యూస్‌టుడే: కాంప్లెక్స్ ఎరువులను దమ్ములో వేయడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని వ్యవసాయశాఖ ఏలూరు డివిజన్ సహాయ సంచాలకులు నరేంద్ర అన్నారు. దెందులూరు మండలం కొత్తగూడెం(సీతంపేట)లో చంద్రన్న రైతు క్షేత్రం పరిధిలోని రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులను పైపాటు ఎరువులుగా వాడటం వల్ల అంతగా ప్రయోజనం ఉండదన్నారు. భూమిలో గడ్డకట్టుకుపోయిన భాస్వరాన్ని కరిగించడానికి బ్యాక్టీరియాను రాయితీపై ఇస్తున్నట్లు తెలిపారు. దీని భాస్వరం వాడకం తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అజోస్ స్పైరిల్లా, సూడో మొనాస్ తదితరాలను రాయితీపై ఇస్తున్నట్లు తెలిపారు. జింకును దమ్ములో వేయడం, పిచికారీ చేయడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. చంద్రన్న రైతు క్షేత్రాల రైతులకు జింక్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు నాయుడు, షాబజ్, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు. చంద్రన్న రైతు క్షేత్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.



చంద్రన్న రైతు క్షేత్రంలో ...

కేసు నమోదు

పెదవేగి, న్యూస్‌టుడే: మండలంలోని రాట్నాలకుంట గ్రామానికి చెందిన తామరాడ కృష్ణకుమారి ద్విచక్ర వాహనం పోయిందంటూ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పెదవేగి పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం .. కృష్ణకుమారి ఆమె భర్త గత నెల 29వ తేదీన ద్విచక్ర వాహనంపై ఏలూరు వెళుతుండగా ప్రకాష్‌నగర్ వద్ద అదుపుతప్పి పడిపోయారు. వాహనాన్ని అక్కడే వదిలి వేరే వాహనంలో ఏలూరు ఆసుపత్రికి వెళ్లారు. మరుసటి రోజు వచ్చి చూడగా వాహనం అక్కడ లేదు. పలుచోట్ల గాలించినా దొరకలేదు. దీనిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

‘రైతు రథానికి’ దరఖాస్తుల ఆహ్వానం

పెదపాడు, న్యూస్‌టుడే: రైతులకు ప్రయోజనాన్ని చేకూర్చే రైతు రథం పథకంలో ట్రాక్టరు కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.రమేష్ కోరారు. పెదపాడు మండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద రైతులకు రైతు రథం పథకం గురించి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంగా అందిస్తున్న రైతురథం పథకంలో రూ. 1.50 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు రాయితీపై ట్రాక్టరును అందించేందుకు ఈ పథకం లక్ష్యమన్నారు. కనీసం 2 ఎకరాల పంట భూమి ఉన్న రైతు ఈ పథకానికి అర్హులని ఆయన పేర్కొన్నారు. పథకం లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సీ పాయింట్ వద్ద బియ్యం తీసుకోవాలి

పెదపాడు, న్యూస్‌టుడే: ప్రతి రేషన్ దుకాణదారుడు ఎంఎల్‌సీ పాయింట్ వద్దకు స్వయంగా వెళ్లి బియ్యం తీసుకోవాలని పెదపాడు ఎంపీపీ మోరు శ్రావణి కోరారు. మండల ఆహార సలహా సంఘం సమావేశం పెదపాడు మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తరుగు రాకుండా ఉండేందుకు ప్రతి దుకాణదారుడు చర్యలు తీసుకోవాల్సిందేనని కోరారు. కొత్త కార్డుల కోసం దరఖాస్తులు తీసుకోవాలని, అందరికీ గ్యాస్ కనెక్షన్‌లు ఉండేలా చూడాల్సిన బాధ్యత దుకాణదారులపై ఉందన్నారు. 44 దుకాణాల పరిధిలో ఉన్న సమస్యలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ ప్రమోద్‌కుమార్, ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం, ఏవో జి.రమేష్, ఆర్ఐ కె.గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి విమ్యాక్స్2	గ్రీన్‌కార్డు
అంబిక లిటిల్	నిన్నుకోరి
అంబిక డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అంబికామినీ	ఆనబెన
సత్యనారాయణ మినీ	గౌతమ్‌నంద
సత్యనారాయణ	ఆనందో బ్రహ్మ
సాయిబాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	నక్షత్రం

దెందులూరు

రైతులకు అవగాహన సదస్సు

కొప్పాక(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం కొప్పాకలో చంద్రన్న రైతు క్షేత్రంలో సాగు చేస్తున్న రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడీఏ నరేంద్ర సంప్రదాయ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఎరువులు, నీటి యాజమాన్యంలో మెలకువలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.



రైతు రథం... అభివృద్ధికి ఊతం

రెండు ఎకరాలు దాటిన రైతులకు అవకాశం నియోజకవర్గానికి రాయితీపై 40 ట్రాక్టర్లు

పెదపాడు; న్యూస్‌టుడే:

వ్యవసాయాన్ని యాంత్రీకరణ వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా సన్న, చిన్నకారు రైతులను యాంత్రీకరణ దిశగా మళ్లించడమే కాక రాయితీలు ఇచ్చి అదనపు ఆదాయం సమకూర్చుకునే దిశగా వెన్నుతడుతోంది. 'రైతు రథం' పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. వ్యవసాయశాఖ కొన్ని రోజులుగా రైతు రథం పథకానికి ఔత్సాహిక రైతుల నుంచి దరఖాస్తులను కోరుతోంది. ఇప్పటి వరకు పవర్ టిల్లర్లు, చిన్నట్రాక్టర్లు అందించగా నేడు రైతు రథం పేరుతో పెద్ద ట్రాక్టర్లు వ్యక్తిగతంగా అందించనుంది. దెందులూరు నియోజక వర్గంలో 40 ట్రాక్టర్లను అందించేందుకు రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.


పెదపాడు: రైతుకు అందించే ట్రాక్టర్

నిబంధనలు ఇవీ..

ఈ పథకం కింద ట్రాక్టరును రాయితీపై పొందేందుకు కనీసం రెండు ఎకరాలు పంట భూమి లబ్ధిదారుని పేరుమీద ఉండాలి. లబ్ధిదారు ఐదేళ్లలోపు వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై ఎటువంటి యంత్రం పొంది ఉండకూడదు. సొంత ట్రాక్టరు ఉన్న రైతులు ఈ పథకానికి అనర్హులు. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలు దరఖాస్తుతో పాటు జతచేయాలి.

దరఖాస్తులు చేసుకోవాలి

నియోజకవర్గంలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాల పరిధిలో 40 ట్రాక్టర్లు కేటాయించారు. వీటికి దరఖాస్తులను అర్హులైన రైతుల నుంచి కోరుతున్నారు. మండల వ్యవసాయాధికారి కార్యాలయాల్లో రైతులు తమ దరఖాస్తులను అందించాలి. వీటిని మీసేవ ద్వారా ఆన్‌లైన్ చేయనున్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం జిల్లా మంత్రి ఆమోదం తెలుపుతారు.

రాయితీ ఇలా...

వ్యక్తిగతంగా అందిస్తున్న రైతురథం పథకంలో రూ. 1.50 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు రాయితీలు ప్రకటించారు. ట్రాక్టరు సామర్థ్యాన్ని బట్టి రాయితీలు ఉన్నాయి. 39, 42, 50 అశ్వశక్తి(హార్స్‌పవర్) రకం ట్రాక్టర్లకు రూ. 1.50 లక్షలు రాయితీ ప్రకటించగా, 45, 55 అశ్వశక్తి గల ట్రాక్టర్లకు రూ. 2 లక్షలు రాయితీ ప్రకటించారు. ట్రాక్టర్‌తోపాటు రోటోవేటర్ వంటి ఇతర పనిముట్లు కూడా పొందాలనుకుంటే ఈ రెండు రకాల ట్రాక్టర్లకు అదనంగా రూ.50 వేలు చొప్పున రాయితీ అందుతుంది.

రైతులకు ఎంతో ప్రయోజనం

రైతు రథం పథకంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. రెండెకరాలు అంతకన్నా ఎక్కువ భూమి ఉన్న రైతులకు రాయితీపై అందిస్తారు. తమ పొలానికే కాకుండా ఇతర అవసరాలకు ట్రాక్టరును వినియోగించుకోవచ్చు.

- జి.రమేష్, మండల వ్యవసాయాధికారి, పెదపాడు

గ్రామదర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే:

గండిచెరువుగట్టు (పెదపాడు): స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

పెదపాడు: స్థానిక బస్టాండ్‌కూడలి వద్ద గల అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం చిరంజీవి జన్మదినం సందర్భంగా ఆయన అభిమాన సంఘం నాయకుడు ఉంగరాల శ్రీనివాసరావు, స్నేహితులు 260 మంది అనాధ వృద్ధులకు, దివ్యాంగులకు అన్నదానం చేశారు.

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే:

చాటపర్రు, గుడివాకలంక: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలకు నిరసనగా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం ఉద్యోగులు సమ్మె చేశారు. బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన సమ్మెలో భాగంగా కెనరాబ్యాంకు చాటపర్రు, గుడివాకలంక శాఖలు మంగళవారం పని చేయలేదు.

మాదేపల్లి: మాదేపల్లి శివారు గురుకులపేటలో రక్షితనీటి పథకంనకు సంబంధించి వాల్వు లీకేజీలతో నీరు వృథా అవుతోందని, వాల్వుల వద్ద నిలిచిన మురుగునీరు వాల్వులోకి చేరి కలుషితమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాల్వు లీకేజీలు అరికట్టాలని కోరుతున్నారు

రహదారి ప్రమాదాలపై కేసులు నమోదు

పెదపాడు, న్యూస్‌టుడే: మండలంలో వేరు వేరు చోట్ల జరిగిన రెండు రహదారి ప్రమాదాలపై కేసులు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఈ నెల 20న పాతముప్పర్రుకు చెందిన రుంజుల ప్రవీణ్ ద్విచక్రవాహనంపై ఏలూరు నుంచి పాతముప్పర్రు వెళుతుండగా పాతముప్పర్రు నుంచి ఏలూరు వెళుతున్న ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రవీణ్‌కు గాయాలయ్యాయి. మరో ద్విచక్రవాహనదారుడు మాగంటి శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

ఈ నెల 21 రాత్రి కలపర్రు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కాటూరి చంటిబాబు హనుమాన్‌జంక్షన్ నుంచి కలపర్రు వెళుతుండగా కలపర్రు వద్ద కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో చంటిబాబుకు గాయాలయ్యాయి. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీలు

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాలాయగూడెం గ్రామస్థులకు స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీలు మంగళవారం నిర్వహించారు. బయోమెట్రిక్ ఇబ్బందుల వల్ల అభ్యర్థులు సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వచ్చింది. దీనికి తోడు కొందరు అభ్యర్థులు గోపన్నపాలెం బ్యాంకుకు పెట్టడంతో సమస్య తలెత్తింది. గ్రామం విజయ బ్యాంకు పరిధిలో ఉండటంతో ఇబ్బంది వచ్చింది. కాపులకు తప్ప ఎస్సీ, బీసీలకు ముఖాముఖీలు నిర్వహించారు. వారికి రెండు రోజులు తర్వాత డీసీసీబీ ద్వారా ముఖాముఖీలు నిర్వహిస్తామని ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. ముఖాముఖీలలో ఎంపీపీ పప్పుల సుశీల, జడ్పీటీసీ సభ్యురాలు సక్కుకుమారి, తదితరులు పాల్గొన్నారు.


ముఖాముఖీలకు హాజరైన దరఖాస్తుదారులు

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: ఏపూరులోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ టీకాలను మంగళవారం వేశారు. పాఠశాల ప్రిన్సిపల్ కె.వి. రమేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వ్యాధుల నుంచి ఈ టీకా ద్వారా కాపాడుకోవచ్చన్నారు. పాఠశాలలోని 1150 మంది విద్యార్థులకు ఈ టీకాలను వేసినట్లు ఎంపిహెచ్ఓ కృష్ణారావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ కె.కిషోర్, ఏఎన్ఎంలు సన్నిధిరాణి, సారాభాయి, బేబిసరోజిని, కృష్ణవేణి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


ఏపూరు: విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

రహదారి ప్రమాదంలో ఒకరికి గాయాలు

వేగవరం(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం వేగవరం వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో ఏలూరుకు చెందిన కొండేటి సాయికుమార్‌కు తీవ్రగాయాలయినట్లు ఎస్ఐ ఎన్ఆర్ కిషోర్‌బాబు తెలిపారు. సాయికుమార్ ద్విచక్ర వాహనంపై గోపన్నపాలెం నుంచి ఏలూరు వెళుతున్నాడు. జంగారెడ్డిగూడెం నుంచి ఏలూరు వెళుతున్న మొక్కజొన్న లోడు లారీ వెనుక వైపు ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: ప్రముఖ సినీ నటుడు, రాజ్యసభ సభ్యుడు చిరంజీవి జన్మదిన వేడుకలను ఏపూరులోని ఆదిత్య బధిర విద్యాలయలో ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అభిమాన సంఘం నాయకులు నక్కా గాంధీ కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు కలాలు, రాత పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు పలువురు పాల్గొన్నారు.


ఏపూరు:చిరంజీవి జన్మదినం సందర్భంగా ఆదిత్య బధిర విద్యాలయ విద్యార్థులకు కలాలు, రాతపుస్తకాలు అందిస్తున్న అభిమానులు


మట్టి వినాయకుని విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు

మట్టి వినాయకుని విగ్రహాలే మంచిది

కొవ్వలి(దెందులూరు)న్యూస్‌టుడే: వినాయక చవితికి రంగుల విగ్రహాలు కంటే మట్టి విగ్రహాలు అన్ని విధాలా మంచిదని ప్రధానోపాధ్యాయులు జి.నారాయణరావు అన్నారు. దెందులూరు మండలం కొవ్వలి ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్ పర్యవేక్షణలో మట్టి వినాయకులను తయారు చేస్తున్నారు. ఈ సందర్భంగా వీటిని పరిశీలించిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వరుసగా మట్టి వినాయకులను తయారు చేసి పండుగ చేసుకునే వారికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీటిని తయారు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేలా విద్యార్థులతో పలు కార్యక్రమాలు చేపడతామన్నారు.

దెందులూరు, న్యూస్‌టుడే: ప్రజలకు ఇబ్బందులు లేకుండా వినాయక చవితి వేడుకలు నిర్వహించకోవాలని ఎస్ఐ కిషోర్‌బాబు సూచించారు. స్థానిక పోలీసు స్టేసన్‌లో ఇందుకు సంబంధించి ఉత్సవాలు చేస్తున్న వారికి అవగాహన కార్యక్రమం మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైకులు చాలా తక్కువ సౌండ్ పెట్టుకోవాలన్నారు. నిమజ్జనం చేసేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కొవ్వలి(దెందులూరు)న్యూస్‌టుడే: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పెట్టాలని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. దెందులూరు మండలం కొవ్వలి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారినికి మూడు గుడ్లు తప్పకుండా పెట్టాలని సూచించారు. మధ్యాహ్న భోజనంతో పాటు మిఠాయి పెట్టడంపై నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణరావు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనం చేస్తున్న సత్యనారాయణ, నారాయణరావు

బయోమెట్రిక్ తప్పని సరిగా వేయాలి

కొవ్వలి(దెందులూరు)న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు బయోమెట్రిక్ తప్పని సరిగా వేయాలని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. కొవ్వలి ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు జాతీయ సమగ్ర సర్వే(నాస్)పై టెలికాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబరులో జరిగే నాస్ పరీక్షలకు విద్యార్థులను అన్ని విధాలా సిద్ధం చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు డీఈవో అదేశాల ప్రకారం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో వారానికి సరిపడ మాత్రమే గుడ్లు తీసుకోవాలన్నారు. వారానికి మూడు గుడ్లు పెట్టాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో నేర్చుకున్న అంశాలను తప్పక అమలు చేయాలన్నారు.

అన్యాక్రాంత భూముల స్వాధీనతకు చర్యలు

'ఈనాడు' కథనానికి స్పందన

ఏలూరు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: తణుకు మండలంలో దువ్వ గ్రూపు ఆలయాలకు చెందిన అన్యాక్రాంతమైన 28.34 ఎకరాల భూముల స్వాధీనతకు చర్యలు చేపడతామని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సీహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. 'ఆలయ భూములు అర్పణమస్తు' శీర్షికతో 'ఈనాడు'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. గ్రూపు దేవాలయాల భూముల వివరాలపై సమగ్ర నివేదిక సమర్పించాల్సిందిగా ఆశాఖ తణుకు తనిఖీదారు బాలాజీరాంప్రసాద్, ఈవో హరిసూర్యప్రకాష్‌లకు ఆదేశాలు జారీచేశామన్నారు. దువ్వ గ్రూపు ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తామని చెప్పారు.

26న హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: హ్యాండ్‌బాల్ సబ్ జూనియర్ బాలుర జట్టు ఎంపికను ఈనెల 26న నిర్వహించనున్నట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీఆర్ఎం లెనిన్, టి.కొండల రావు తెలిపారు. 26న మధ్యాహ్నం 2 గంటలకు తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో ఉన్న భారతీయ విద్యాభవన్స్ ప్రాంగణంలో ఎంపికల ప్రక్రియ జరుగుతుందన్నారు. 2002 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించినవారు అర్హులని పేర్కొన్నారు. క్రీడాకారులు ఆధార్ కార్డుతో పాటు మీసేవ కేంద్రం నుంచి పొందిన జనన ధ్రువపత్రంతో హాజరు కావాలని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి



రాజపోతేపల్లిలో బస్సు షెల్టర్‌ను ప్రారంభిస్తున్న మాగంటి బాబు, బాపిరాజు

టి.నరసాపురం, రాజపోతేపల్లి, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలు పరిష్కరించటంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్య భూమిక పోషించాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు మాగంటి బాబు అన్నారు. టి.నరసాపురం ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులను, రాజపోతేపల్లిలో సీసీ రహదారులను, పాఠశాల అదనపు తరగతి గదిని, బస్సు షెల్టర్‌ను జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజుతో కలసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి, పోలవరం నియోజకవర్గంలో పింఛన్లు, ఇతర సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించటంలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముళ్లపూడి బాపిరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అందరికి విద్యనందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. పాఠశాల పటిష్ఠతకు, మండలాభివృద్ధికి స్థానిక నాయకులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రాజపోతేపల్లిలో లబ్ధిదారులకు గృహమంజూరు పత్రాలను అందించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీరామ్మూర్తి, ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలపతిరావు, తెదేపా జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు రామ్, తెదేపా మండల అధ్యక్షుడు పిన్నమనేని మధు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ సంఖ్యల కోసం ఇ-వేలం

ఏలూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్ ద్వారా ఫ్యాన్సీ మొబైల్ నెంబర్ల కోసం 36వ విడత ఇ-వేలాన్ని ఈనెల 23 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆ సంస్థ జిల్లా జీఎం కేఎస్ వరప్రసాద్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను www.eauction.bsnl.co.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు సమీప వినియోగదారుల సమాచార కేంద్రంలో సంప్రదించవచ్చన్నారు.

నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ. 4200
మోడల్(సగటు)	రూ. 3200
కనిష్ఠం	రూ. 2200

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)


వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -88, రిటైల్ ధర -103, చికెన్ విత్ స్కిన్ - 144, చికెన్ స్కిన్‌లెస్ - 170

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,300
పాత కాయ చిన్నసైజు	8,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,300
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురిడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

చేపల ధరలు (భీమవరంలో)



(కిలో రూపాయల్లో)


శీలావతి	రూ.100
బొచ్చె	రూ.110
మోసు	రూ.65
ఫంగస్	రూ.60
కొర్రమేను	రూ.400
పండుగొప్ప	రూ.450
పీతలు	రూ.550
వెనామీ రొయ్యలు	
20 కౌంటు	రూ.710
30 కౌంటు	రూ.430
40 కౌంటు	రూ.370
50 కౌంటు	రూ.340
60 కౌంటు	రూ.320
70 కౌంటు	రూ.290
80 కౌంటు	రూ.270
90 కౌంటు	రూ.250
100 కౌంటు	రూ.220

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	22-08-17	21-08-17
22 క్యారెట్ల బంగారం	రూ. 27,635	రూ. 27,575
24 క్యారెట్ల బంగారం	రూ. 29,560	రూ. 29,490
వెండి కిలో	రూ. 39,320	రూ. 39,170

పొగాకు ధరలు



జిల్లాలోని అన్ని పొగాకు వేలం కేంద్రాల్లో శనివారం జరిగిన పొగాకు అమ్మకాలధరలు కేజీ ఒక్కింటికి రూ.లలో.

వేలం కేంద్రం	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర	సగటు ధర
దేవరపల్లి	191	105	172.82
గోపాలపురం	191	100	168.23
కొయ్యలగూడెం	192	108	174.01
జంగారెడ్డిగూడెం-1	192	102	166.48
జంగారెడ్డిగూడెం-2	195	100	157.33

CLASSIFIEDS

AGRIBUSINESS

NURSERY

పువ్వులు, పండ్లు, ఇండోర్ & అవుట్‌డోర్ రావి మొక్కలు హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును. వెంకటేశ్వర నర్సరీ, కొయ్యలగూడెం రోడ్, గోపాలపురం. Cell: 83677 87799/ 83677 87798/ 97.

AUTOMOTIVE



BUSINESS SERVICES

సోనామసూరి బియ్యం (Long Grain) పాలిష్ -5% నూకలు - నెలకు 600 టన్నులు 6 నెలలోగా సప్లై చేయగలవారు సంప్రదించండి. E-mail: panarolls@gmail.com

BUSINESS OFFER

ధర్మకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెల 20 వేలు పైగా ఆదాయం. బై బ్యాక్ అగ్రిమెంట్. సై ఇంజనీరింగ్ కం, విజయవాడ. ✆ 88972 67259.

శ్రీ గాయత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మెడ్ హైడ్రాలిక్ మెషిన్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణ థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)



EDUCATION

WANT to become owner of a School? Sanskriti Global Preschool is offering Franchisee. Investment 3 to 6 Lacs ★. Good Returns. Contact: 99893 36129/ 84660 49123.

ITI **అడ్మిషన్లు** జరుగుచున్నవి. ట్రేడులు: ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ విద్యార్హత: 10th పాస్, ఇంటర్ ఫెయిల్ వారికి కూడా అవకాశం * SC, ST, BC మరియు OC (EBC) విద్యార్థులకు ఏవిధమైన ఫీజులు లేవు. ✆ 89857 31257.

DISTANCE EDUCATION

ఆంధ్రాయూనివర్సిటీ (స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్) BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA. రెగ్యులర్‌లో డిస్‌కంటిన్యూ చేసిన వారికి డైరెక్ట్ 3rd Year అడ్మిషన్, ఎగ్జామ్ సెంటర్: శ్రీ సురభి డిగ్రీ కాలేజ్, కలిదిండి, కృష్ణా. (08677) 23036, 92464 73036.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

HOME NEEDS

PEST CONTROL

సాయిబాలాజీ పెస్ట్‌కంట్రోల్ 20 సం॥ అనుభవంతో 6 సం॥ గ్యా॥ వాసనలేని, మరకలు పడని ISI కెమికల్స్ ★ అతితక్కువ ఖర్చుతో. ✆ 98668 92968, 89853 51383.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

REAL ESTATE

FLAT FOR SALE

1 లక్షకే తూ॥పే 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఎవర్కైనా!!! ✆ 93937 22222, 93942 36699.

ఏలూరు- మిని బైపాస్ K.K. రాజు గ్రీన్ సిటీలో లక్ష్మీదుర్గ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం: 405, 4th ఫ్లోర్ పడమర ఫేసింగ్ (1150 s.f.t.) అమ్మకమునకు కలదు. ✆ 98859 04081.

PLOT FOR SALE

ఫ్లాష్...ఫ్లాష్... వినాయకచవితి సందర్భంగా మా ద్వారా ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

REPAIRS

LED, LCD లు, A/C లు, ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు అన్ని కంపెనీలు సీల సర్వీస్ మెకానిక్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD". శ్రీ బాలాజీ ఎలక్ట్రానిక్స్. 74163 46036.

TO-LET

COMMERCIAL

ఏలూరు- N.R. పేట - ఫైర్‌స్టేషన్ సెంటర్ (9X27 అడు) గల షాపు కార్పొరేట్ కంపెనీస్, ఇన్సూరెన్స్ ఆఫీసులకు కార్ పార్కింగ్ గలది అద్దెకు కలదు. ✆ 98486 11744.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం



JOBS

Wanted Female Sales Executive to work in Mobile Accessories. Add: Geeta Multiplex, Bhimavaram. ✆ 96666 72222.

Wanted Hindi, SP. English, P.E.T. for 3rd-10th. attractive Salary Hostel Facility. R.K. School, Pothavaram, Nallajerla Mandal. 80960 53981.

Wanted Teachers to Teach Hindi, Maths for 3rd to 7th Classes. Eluru. Contact Cell: 95151 94048.

Wanted Collection Executive (M) for Telecom, Tanuku @ Eluru local candidates. Age: below 30, 2 Wheeler must. ✆ 98480 08022.

Wanted Sales Executives to work in Spectra pipes & Fittings. Experienced candidates call : 7032977887. mail : ap@msgroup.in

WANTED A.C, LED, Washing Machine Technician for East & West Dist. Qul: I.T.I, Diploma Electronics & Related Subjects. ✆ 79899 97441.

విజయవాడలో ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు గార్డ్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్, Ex. సర్వీస్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 83743 79642, 88868 26666.

Wanted: PFC Managers- 25 సం॥ Xth పైన, పాన్‌కార్డు ఉండి మార్కెటింగ్ చెయ్యగల ఫుల్/ మండలాల వారీగా కావలెను. విశ్వనాథశర్మ: 70132 67589, 94416 77945.

ప్రైవేట్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్ కంప్యూటర్ ఆపరేటర్ డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం+ఫుడ్ ఫ్రీ. Q: 10th to any P.G. జైట్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7097123016, 7097723016.

ప్రముఖ MNC నూతన ఆఫీసులో పర్మనెంట్ జాబ్స్ (M) Qly: 10th టూ డిగ్రీ, Age: 18-27 నెలకు 8-16 వేలు సంపాదన రూం + ఫుడ్ ఫ్రీ. ✆ 90528 88847.

సెక్యూరిటీ గార్డులు చెన్నైకి ఆడ వంట మనిషి 40 సం॥లలోపు వర్కర్లు & ITI Fitter అప్రంటీస్‌కు కావలెను. శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లి. తణుకు

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్ ప్యాకర్స్ కావలెను. జీతం:17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

AP **ఇండస్ట్రియల్** జిల్లాలవారీగా ఉద్యోగాలు బి.టెక్ (ME, EEE) డిప్లొమా ఐటిఐ ఆల్ 10th, ఇంటర్, డిగ్రీ. వ: 30 లోపు, జీ: 10 to 15 వేలు, రూం+ భో. సౌకర్యం. అర్హతకల్గినవారు మీ పూర్తి అడ్రసు SMS మాత్రమే చేయగలరు. ✆ 98483 48684.

ఇంట్లో ఉంటూ వంటపని, చిన్న పిల్లలను, పేషంట్లను చూడటానికి 30-45 సం॥లోపు స్త్రీలు కావలెను. మంచి జీతం + వసతి. విజయవాడ. ✆ 91335 68881.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, టీమ్ లీడర్స్, సూపర్‌వైజర్స్ ఆపరేటర్స్‌కావలెను. జీతం: 16,000, OT కలదు. బోనస్ 2000, రూం+భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

రెస్టారెంట్‌నందు పనిచేయుటకు వెయిటర్స్, క్లీనర్స్, లేడీ వర్కర్స్ (హౌస్‌కీపింగ్) కావలెను. బాధ్యతాయుతులకు ప్రాధాన్యత. Contact Cell: 98669 86666.

ఏలూరు వీసన్ ఆక్వాలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేయుటకు M/F B.Sc (BZC)/ Inter (BZC) అర్హత గలవారు కావలెను. ✆ 83281 98634.

PR **గ్రూప్‌కి** 9th, 10th, ఇంటర్ చదివిన 25 సం॥లోపు యువకులు, సూపర్‌వైజర్స్, మేనేజర్స్‌గా కావలెను. జీ॥ ట్రైనింగ్‌లో 9 వేలు, భోజనం + రూం ఫ్రీ. ప॥గో॥జిల్లా సంప్ర॥ 96428 56051.

ఏలూరులో ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానము కలిగిన అభ్యర్థులు కావలెను. సంప్ర॥ 90005 53443.

ఏలూరు ప్రముఖ FMCG కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరీ బాయ్స్ కావలెను. ఏలూరు లోకల్ వారు మాత్రమే. సంప్ర॥ 80087 79199, 97012 51992.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఎటువంటి సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగుడ్ల ధర

గోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పైసలు
తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పైసలు

పోలీసులకే మస్కా

(మొదటిపేజీ తరువాయి) తమకు నచ్చిన నినాదాలు రాసుకుంటున్నారు. వాహనాన్ని గుర్తించేందుకు కచ్చితంగా రాయాల్సిన సంఖ్యలను కొంతమంది వాహనదారులు పట్టించుకోవడం లేదు. గతంలో నేరుగా వాహనాలను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించినవారి నుంచి అపరాధ రుసుం వసూలు చేసేవారు. ప్రస్తుతం ఈ పద్ధతిని కొనసాగించడంతో పాటు పట్టణాలు, నగరాల్లో వాహనాల చట్ట నిబంధనలు ఉల్లంఘించిన వాహనాల ఛాయాచిత్రాలు తీసి దాని ద్వారా అపరాధ రుసుం వసూలు చేస్తున్నారు. పట్టణాల్లో అధికంగా ఉండే ట్రాఫిక్‌లో ప్రతివాహనం తనిఖీ చేసే అవకాశం లేదు. దానికి తోడు అంతకు తగ్గ సిబ్బంది లేరు. ఒక వేళ తనిఖీ చేస్తే ట్రాఫిక్‌కు అంతరాయం కలగవచ్చు. ఈ కారణంగా నూతనంగా ట్రాఫిక్ పోలీసులకు కెమేరాలు ఇచ్చారు. ప్రతి కూడలిలోనూ కెమేరాలతో ఈ సిబ్బంది ఉంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు ఎదురైతే వారితో ఎటువంటి చర్చలు జరపకుండానే ఫొటోలు తీసి వదిలేస్తున్నారు. తరవాత తీరికగా ఆయా యజమాని ఇంటికి నిబంధనలు ఉల్లంఘించినట్లు చిత్రంతో సహా లేఖ పంపిస్తున్నారు. సదరు యజమానులు మీసేవా కేంద్రాల్లో అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ దీన్ని చెల్లించకపోతే నిషేధ జాబితాలో పెడుతున్నారు. వాహనం కనిపిస్తే సీజ్ చేస్తున్నారు.

కొత్త ఎత్తుగడ: అపరాధ రుసుం నుంచి తప్పించుకోవడానికి కొంతమంది కొత్త ఎత్తుగడ అనుసరిసరిస్తున్నారు. ఫొటోలు తీసినపుడు నంబరు గుర్తిస్తేనే సంబంధిత వాహన యజమాని ఇంటికి అపరాధ రుసుం చెల్లించాలంటూ లేఖ పంపించగలుగుతారు. లేనిపక్షంలో యజమాని వివరాలు తెలియకపోతే చేసేది లేదు. పట్టణాల్లో ఎక్కడబడితే అక్కడ పోలీసులు ఉండి నిబంధనలు ఉల్లంఘించినవారి ఫొటోలు తీస్తున్నారని భావించి కొంతమంది వాహనాలపై సంఖ్యలు రాయించడం లేదు. రాసినా కనిపించీ కనిపించకుండా రాస్తున్నారు. మరికొంతమంది తమ కుటుంబసభ్యులు పేర్లు రాస్తున్నారు. కొంతమంది ఆదర్శ పురుషుల్లా నినాదాలు రాస్తున్నారు. ఇలాంటివారిపై పోలీసులతోపాటు రహదారి రవాణా శాఖాధికారులు ఉదాసీనత చూపిస్తున్నారు. ఈ కారణంగానే రిజిస్ట్రేషన్ల సంఖ్యలు రాయని వాహనాల సంఖ్య రోజుకు రోజుకు పెరిగిపోతోంది.

వివరాలు లభించినంత వరకు జరిమానా

వివరాలు లభించినంతవరకు అపరాధరుసుం వసూలు చేస్తున్నాం. ఒక వేళ వివరాలు లభించకపోతే తరవాత గుర్తించి అదనపు అపరాధరుసుం వసూలు చేస్తున్నాం. నంబర్లు లేకుండా తప్పించుకోవడానికి చూసినవారిని మరోచోట పట్టుకుని అపరాధ రుసుం వసూలు చేస్తున్నాం. **- శ్రీనివాసరావు, ట్రాఫిక్ డీఎస్పీ, ఏలూరు**

హోరాహోరీ పోటీల్లో క్రీడాకారులు

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాపోటీలు పాలకొల్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో హోరాహోరీగా జరుగుతున్నాయి. తొలి రోజు మంగళవారం మహిళలు, పురుషులు సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో జరిగిన పోటీల్లో విజేతలు, ఆధిక్యంలో నిలిచిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.



షటిల్ ఆడుతున్న క్రీడాకారులు

పురుషులు విభాగం: పురుషుల సింగిల్స్ విభాగంలో మొదటిరౌండ్‌లో జగదీశ్ (విశాఖపట్టణం) విజయం సాధించారు. డబుల్స్ విభాగంలో డి.చంద్రకుమార్ (తూర్పుగోదావరి,) వి.గంగాధరరావు (తూర్పుగోదావరి), పి,చంద్రగోపినాధ్ (గుంటూరు), ఆర్,ప్రణయ్ (విశాఖపట్టణం), బి.కిరణ్‌కుమార్, బి.వెంకటేశ్ (విశాఖపట్టణం), జి.సతీష్, కె.ఆర్.కె.చరటిత్ (విశాఖపట్టణం), టి.సాయికిషోర్ (పశ్చిమగోదావరి), వి.వి.కె.సంకీర్త్ (కాకినాడ), కె.పి,చైతన్య (శ్రీకాకుళం), అర్.అనితకుమార్ (గుంటూరు), కె.ఆదిత్య కిరణ్ (పశ్చిమగోదావరి), ఎస్.అప్పారావు (తూర్పుగోదావరి), కె.జగదీశ్ (తూర్పుగోదావరి), గౌస్‌సాయిక్ (నెల్లూరు) ఆధిక్యం సాధించారు,

మహిళా విభాగం: మహిళల సింగిల్స్ విభాగంలో జమునారాణి (కాకినాడ), డి.సుధాకల్యాణి (తూర్పుగోదావరి), పి.నిషితవర్మ (విశాఖపట్టణం), ఎ.అక్షిత (తూర్పుగోదావరి), కె.ప్రీతి (విజయనగరం), ఎస్.రోహిణీగాయిత్రి (తూర్పుగోదావరి), ఆర్.ఎస్.హర్షిణి (తూర్పుగోదావరి), బి.షాహనాబేగం (కర్నూలు), విజయం సాధించారు. మహిళల డబుల్స్ విభాగంలో ఎస్.మేఘన, ఎస్.రోషిణీగాయత్రి (తూర్పుగోదావరి), ఎ.అక్షిత, డి.సుధాకల్యాణి (తూర్పుగోదావరి), మోనిక, శిరీష్ట (అనంతపురం), డి.ఆఫియా, డి.షహబానాబేగం (కర్నూలు), ఎం.డి.చాందిని, నవ్యారావు (తూర్పుగోదావరి), జమునారాణి, మాణిక్య (కాకినాడ), కె.ప్రీతి (విజయనగరం), ఎం.అర్చన (పశ్చిమగోదావరి), జి.నివేదిత, కె.షర్మిల (విశాఖపట్టణం), జి.మేఘన, వి.సన్విత (తూర్పుగోదావరి) విజయం సాధించారు. బుధవారం జరిగే ఫైనల్ పోటీల్లో వీరు తలపడనున్నారని షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వి.వి.సోమరాజు తెలిపారు.

గులాబీ రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు

ఆచార్య ఎన్.జి రంగా వర్సిటీ ఉపకులపతి దామోదరనాయుడు

గుంటూరు, న్యూస్‌టుడే: పత్తిలో కాయ తొలిచే గులాబీ రంగు పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి దామోదరనాయుడు సూచించారు. గుంటూరు లక్ష్మీపురంలోని కాటన్ అసోసియేషన్ హాలులో పత్తిలో గులాబీ రంగు పురుగు యాజమాన్యంపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పత్తి పరిశోధన శాస్త్రవేత్తలు ఈ సమావేశానికి హాజరై సలహాలు, సూచనలు అందజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా గులాబీ రంగు పురుగు గురించి రైతుల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించామని దామోదరనాయుడు తెలిపారు. ఈ పురుగు ఉనికిపై పంట కాలంలో ప్రతి వారం రైతులకు సంక్షిప్త సందేశాలు అందజేసి చైతన్యం తీసుకువస్తామని వివరించారు. పత్తి పంట దగ్గరలో బెండ, తుత్తుర బెండ వంటి కలుపు లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వెల్లడించారు.

పోలవరం లక్ష్యం దిశగా అడుగులు

(మొదటిపేజీ తరువాయి) క్యూబిక్‌మీటర్లు చేయాల్సిఉంది.

కాంక్రీటు పని విషయానికొస్తే.. స్పిల్‌వేకు సంబంధించి 11.61 లక్షలు క్యూబిక్‌మీటర్లకుగానూ 1.60 లక్షల క్యూబిక్ మీటర్లు చేశారు. స్పిల్‌ఛానెల్‌కు ముందు ఉండే స్టిల్లింగ్ బేసిన్‌లో 4.43 లక్షల క్యూబిక్ మీటర్లకుగానూ 0.61 లక్షల క్యూబిక్‌మీటర్లు మాత్రమే చేశారు.

మొత్తంగా స్పిల్‌ఛానెల్, స్టిల్లింగ్ బేసిన్‌లకు కలిపి 16.04 లక్షల క్యూబిక్‌మీటర్లు కాంక్రీటు పనికిగానూ 2.21 లక్షలు క్యూబిక్ మీటర్లు చేశారు. మరో 13.83 లక్షల క్యూబిక్ మీటర్ల మేర చేయాల్సిఉంది.

వారంలో ఎంతచేశారనే దానిపై నిశితంగా సమీక్ష జరుగుతుంది. గత వారంరోజుల ప్రగతిని పరిశీలిస్తే మట్టి, రాయి పనులు 1.38 లక్షల క్యూబిక్‌మీటర్లు తవ్వారు. 17,345 క్యూబిక్‌మీటర్ల కాంక్రీటు పనిని ఒకవారంలో పూర్తిచేశారు.

ప్రతీ పనికి కూడా నిర్దేశిత లక్ష్యాలను ప్రభుత్వం ఏర్పాటుచేసుకుంది. స్పిల్ ఛానెల్‌లో వివిధ ప్రాంతాల్లో తవ్వకం పనులను 2018 జనవరిలోపుగానూ, అప్రోచ్ ఛానెల్‌ను 2018 ఏప్రిల్‌కు, పైలెట్ ఛానెల్‌ను 2018 మార్చి నాటికి పూర్తి చేయనున్నారు. ఇలా వివిధ పనులను వివిధ విభాగాలకు ఇవ్వడం ద్వారా పనులు వేగం పెంచడానికి ప్రభుత్వం కసరత్తు చేసింది. దీనిలోభాగంగా ప్రధాన గుత్తేదారుగా ట్రాన్స్‌ట్రాయ్ వ్యవహరిస్తుండగా వీరి ఆధ్వర్యంలో ఇతర గుత్తేదార్లకు పనులు అప్పగించింది.

ఏడుకు పెరిగిన గుత్తేదార్లు...

పోలవరంలో ఇప్పటివరకూ ప్రధాన గుత్తేదారుతో కలిపి ఆరుగురు పనిచేస్తున్నారు. ట్రాన్స్‌ట్రాయ్ ప్రధాన గుత్తేదారుగా వ్యవహరిస్తుండగా ఉప గుత్తేదార్లుగా త్రివేణి, ఎల్‌టీ అండ్ బావర్, టెల్లర్, షూకుర్జి అండ్ పెంటా, బికమ్ సంస్థలు వ్యవహరిస్తున్నాయి. వీటిలో త్రివేణి సంస్థకు మట్టి తవ్వకం పనులు అప్పగించారు. ఈవిషయంలో ప్రతికూల వాతావరణం ఏర్పడినా కూడా పనులు ఎక్కడా ఆగకుండా ముందుకు సాగించారు. మరో 2.95 కోట్ల క్యూబిక్‌మీటర్ల తవ్వకం చేపడితే ఇక్కడ మొత్తంగా రాయి, మట్టి తవ్వకం పూర్తికానుంది. అలాగే ఎర్త్‌కంర్యాక్ ఫిల్ డ్యాం నిర్మాణం పనులను ఎల్‌అండ్‌టీతో కలిపి బావర్ సంస్థ దక్కించుకుంది. ఈ పనుల్లో సుమారు 1200 మీటర్లు చేయాల్సి ఉండగా మొదటి సీజన్‌లో 660 మీటర్లు చేయాలని లక్ష్యంగా ఇచ్చారు. వీటిలో మొదటి సీజన్‌లోనే 600 మీటర్లు పూర్తిచేశారు. షూకుర్జితో కలిపి పెంటా సంస్థ స్పిల్‌వే, ఇతర పనుల్లోకి అవసరమైన కాంక్రీటునున తయారు చేస్తుంది. స్పిల్‌వేను ప్రధాన గుత్తేదారు ఆధ్వర్యంలోనే చేస్తున్నారు. బికమ్ సంస్థ గేట్లు తయారీని చేపట్టింది. ప్రాజెక్టుకు అవసరమైన 48 గేట్లను కూడా వీరు పూర్తిచేశారు. దీనికి తుదిమెరుగులు, ఇతర పనులు కూడా పూర్తిచేయాల్సిఉంది. టెల్లర్ సంస్థ కాపర్‌డ్యాం పనులు చేయాల్సి ఉంది. దీనికి ఆకృతులు తయారుకాగా ఈ పనులు వచ్చే అక్టోబరు, నవంబరులలో ప్రారంభించి 2018 మే వరకూ నిరంతరాయంగా చేయాలని నిర్ణయించారు. స్పిల్‌వేలో కాంక్రీటు పనుల్లో వేగం పెంచడానికి ఈ పనులను మెగా ఇంజినీరింగ్ సంస్థకు ఇవ్వాలని నిర్ణయించారు. వీరుకూడా వస్తే దేశ, విదేశాల్లో వివిధ పనుల్లో నిష్ణాతులైన ఇంజినీరింగ్ బృందం మొత్తం పోలవరం పనుల్లో చేయి వేసినట్లుగా అవుతుంది. వీటిపై పోలవరం ప్రాజెక్టు ఎస్‌ఈ రమేష్‌బాబు 'ఈనాడు'తో మాట్లాడుతూ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈనెల 24న జరిగే ప్రాజెక్టు అథారిటీ కూడా పనులపై సమీక్ష చేస్తుందన్నారు. లక్ష్యం మేర పూర్తిచేయడానికి నిరంతరం కృషిచేస్తున్నామన్నారు.

మంత్రిపై గూడెం నేతల ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి) ఫిర్యాదు చేశారు. మంత్రి మాణిక్యాలరావు తెదేపా కార్యకర్తలపై కేసులు పెట్టించేందుకు ప్రయత్నించారని ఇలా అయితే నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఏంటని ప్రశ్నించినట్లు తెలిసింది. దీనిపై ప్రత్తిపాటి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఇక్కడ మాట్లాడటం సరికాదని పార్టీ రాష్ట్ర నాయకులు దీనిపై మాట్లాడతారని అన్నట్లు తెలిసింది. ఎవరో ఒకరు సర్దుకుపోతే సమస్య ఉండదని చెప్పినట్టు సమాచారం. సానుకూలంగా సమస్యను పరిష్కరించుకోవాలని, లేకుంటే ముందుముందు ఇంకా ఇబ్బంది వస్తుందని పేర్కొన్నట్లు వినికిడి. అయినా కేసులు పెట్టలేదు కదా సమస్యను తాను సర్దుబాటు చేస్తానని తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి పేర్కొన్నట్లు సమాచారం. జిల్లా సమన్వయ కమిటీ సమావేశానికి మెజార్టీ శాసనసభ్యులు, జిల్లాకు చెందిన మంత్రి పితాని గైర్హాజరవటం గమనార్హం.

తీర్మానాలివి..

పోలవరం నియోజకవర్గంలో గిరిజనేతరులకు ఎంజాయ్‌మెంట్ పట్టాలు ఇవ్వడం లేదని దీని వలన వారంతా సొంత గృహాలకు నోచుకోలేకపోతున్నారని నాయకులు పేర్కొనగా సమస్యను పరిష్కరించాలని, అలాగే వచ్చే సీజనులో జిల్లాలో 50మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేసేలా అనుమతి ఇవ్వాలని, మైనర్ పంచాయతీల్లో భారంగా మారిన విద్యుత్తు బిల్లుల సమస్యను పరిష్కరించాలని తీర్మానించారు. మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వైద్యుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కొందరు పేర్కొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మంత్రులు కొల్లు రవీంద్ర, కేఎస్ జవహర్ లతో పాటు శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు, గన్ని వీరాంజనేయులు, పీతల సుజాత, జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో 48 పాఠశాలలకు నోటీసులు

జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శంకరరావు

కొవ్వూరు గ్రామీణ(మెయిన్‌రోడ్డు), న్యూస్‌టుడే: అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర ప్రమాదాల సమయంలో కూడా ప్రజలకు తమ సేవలు విస్తృత పరుస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖాధికారి ఏవీ. శంకరరావు పేర్కొన్నారు. స్థానిక ఓ కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాద నేపథ్యంలో ఆయన కర్మాగారాన్ని పరిశీలించారు. విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగానే సుమారు రూ.5కోట్లకు పైబడి నష్టం వాటిల్లిందన్నారు. అనంతరం ఆయన స్థానిక కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో సుమారుగా 30 నుంచి 33శాతం సిబ్బంది కొరత ఉందన్నారు. నిబంధనలు పాటించని సుమారు 48 పాఠశాలలకు నోటీసులు జారీ చేశామన్నారు. జిల్లాలో దాదాపుగా అన్ని అగ్నిమాపక కేంద్రాలు సొంత భవనాల్లో ఉన్నట్లుగా పేర్కొన్నారు. కుక్కునూరు, ఆకివీడుల్లో అగ్నిమాపక శాఖాధికారులు లేరన్నారు. జిల్లాలో ఎనిమిది ప్రాంతాల్లో రిస్క్ బోట్లు ఉన్నట్లుగా తెలిపారు. రానున్న రోజుల్లో అగ్నిమాపక కేంద్రాలలో అధునాతన యంత్రాలను ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అగ్నిమాపక శాఖాధికారి కౌరు సత్యానందం, సిబ్బంది పాల్గొన్నారు.



కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శంకరరావు



మన్యం వీరులు

- విలువిద్య పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణింపు
- అంతర్వేదిగూడెం గిరిజన పాఠశాల విద్యార్థుల ప్రతిభ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే

మన్యంలోని గిరిజన విద్యార్థులు విలువిద్యలో రాణిస్తున్నారు. వ్యవసాయం, కూలీల కుటుంబ నేపథ్యాలకు చెందిన వీరు ప్రత్యేక శిక్షణ పొందుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. లక్ష్య సాధనను అలవోకగా ఛేదిస్తూ పాల్గొన్న ప్రతి పోటీలో పతకాలు సాధిస్తున్నారు. పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారు. విలువిద్యతో పాటు విద్యలో రాణించడం ద్వారా ఉద్యోగాలు సాధించాలని లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఆ దిశగా స్ఫూర్తిదాయకంగా కృషి చేస్తున్నారు బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు. వారేమంటున్నారంటే...

ఉపాధ్యాయ ఉద్యోగం సాధిస్తా



మాది బుట్టాయగూడెం మండలం గుళ్లపూడి గ్రామం. మా తల్లిదండ్రులు సంకురమ్మ, బజారు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నేను 8వ తరగతి చదువుతున్నాను. ఈ ఏడాది ఫిబ్రవరిలో కడపలో జరిగిన రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో పాల్గొన్నాను. జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలనేది నా లక్ష్యం. క్రీడా ప్రతిభతో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధిస్తా.

-పూసం మధు

రైల్వేలో స్థానం కోసం...



వేలేరుపాడు మండలం మద్దిగట్ల మా స్వగ్రామం. మా తల్లిదండ్రులు వెంకమ్మ, బాబూరావులు వ్యవసాయం చేస్తారు. నేను 10వ తరగతి చదువుతున్నా. ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఈ ఏడాది జూన్ నెలలో నిర్వహించిన జాతీయ స్థాయి విలువిద్య పోటీల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో మంచి గుర్తింపు వచ్చింది. క్రీడా ప్రతిభతో రైల్వేలో ఉద్యోగం సాధించాలన్నది నా లక్ష్యం.

-వీరబోయిన సందీప్

మంచి గుర్తింపు తెచ్చుకుంటా



మా స్వగ్రామం కుక్కునూరు మండలం మాధవరం. 9వ తరగతి చదువుతున్నా. తల్లిదండ్రులు శివలింగయ్య, సుశీల వ్యవసాయం చేస్తారు. నేను రాజమహేంద్రవరంలో ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి విలువిద్య పోటీల్లో పాల్గొన్నాను. విలువిద్యలో జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నది నా ధ్యేయం.

-బిట్టా సునీల్‌దొర

మంచి కొలువే లక్ష్యం



నేను 8వ తరగతి చదువుతున్నా. మాది బుట్టాయగూడెం మండలం కొమ్ముగూడెం. మా తల్లిదండ్రులు మరియమ్మ, గంగాధరరావు వ్యవసాయ కూలీలు. నేను ఏలూరులో జిల్లా స్థాయి, కడపలో రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో పాల్గొన్నాను. జాతీయస్థాయిలో పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నది నా లక్ష్యం. విలువిద్యలో ప్రతిభతో మంచి ఉద్యోగం సాధిస్తా.

-మిడియం మంగన్నబాబు

క్రీడా కోటాలో ...



మా స్వగ్రామం వేలేరుపాడు మండలం మద్దిగట్ల. మా తల్లిదండ్రులు వెంకమ్మ, భీమయ్యలు వ్యవసాయం చేస్తారు. నేను 9వ తరగతి చదువుతున్నా. జిల్లాస్థాయిలో పలు మార్లు విలువిద్య పోటీల్లో పాల్గొన్నాను. ఈ ఏడాది ఫిబ్రవరిలో కడపలో జరిగిన రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలో పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకున్నా. క్రీడా కోటాలో మంచి ఉద్యోగం సాధించాలనేది నా లక్ష్యం.

-చోడే వంశీ

30 మందికి శిక్షణ ఇస్తున్నాం



అంతర్వేదిగూడెం పాఠశాలలో విలువిద్య క్రీడలో 30 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 10 మంది విద్యార్థులకుపైగా జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. విలువిద్యలో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఒక గంట చొప్పున శిక్షణ ఇస్తున్నాం.

-సున్నం పండుదొర, వ్యాయామోపాధ్యాయుడు

అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నాం



విలువిద్యలో విద్యార్థులకు అన్నివిధాలా పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతున్నాం. ఇందుకు ఐటీడీఏ ద్వారా కొత్తగా విలువిద్య సామగ్రిని అందించారు. రోజూ విలువిద్యతో పాటు శారీరక వ్యాయామం, మార్చ్‌ఫాస్ట్ చేయడంలోనూ శిక్షణ ఇస్తున్నాం.

-కుంజా సీతారాముడు, విలువిద్య శిక్షకుడు



- భాష, భావ వ్యక్తీకరణతోనే సామర్థ్యాల మదింపు
- దృష్టి సారిస్తే జిల్లా విద్యార్థులకు మంచి అవకాశాలు
- నాస్కామ్ అంచనాతో మరింత అప్రమత్తత అవసరం

ఉద్యోగాలకు పోటీ పెరుగుతోంది. ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థుల మధ్య మరింత ఎక్కువగా ఉంటోంది. అమెరికా లాంటి దేశాల నుంచి ప్రాజెక్టుల రాకపై స్పష్టత లేక పోవడంతో ఐటీ సంస్థలు ఉద్యోగ నియామకాలపై వెనుకంజ వేస్తుండటంతో ఈ ఏడాది ప్రాంగణ నియామకాలు తగ్గుతాయని నాస్కామ్ అంచనా వేస్తోంది. ఈనేపథ్యంలో విద్యార్థులు సంబంధిత సబ్జెక్టులపై పట్టు సాధించడంతో పాటు భాష, భావవ్యక్తీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అప్పుడే ప్రాంగణ ఎంపికల్లో జయకేతనం ఎగురవేసే అవకాశం ఉంటుంది.



నైపుణ్యం.. ఉద్యోగ సోపానం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే

అగ్రశ్రేణి ఇంజినీరింగ్, అగ్రశ్రేణి, ద్వితీయ శ్రేణి డిగ్రీ కళాశాలల్లోనూ సాఫ్ట్‌వేర్ రంగంలో ఈ ఏడాది ప్రాంగణ నియామకాలు తగ్గుతాయని నాస్కామ్ (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్) అంచనా వేసింది. గతేడాది 150 మందిని ఎంపిక చేసుకున్న ఓ ప్రముఖ పరిశ్రమ ఈసారి ఇప్పటివరకు 20 మందినే ఎంపిక చేసుకుంది. ఆటోమేషన్ ప్రభావం, ప్రాజెక్టులు దక్కే పరిస్థితిలో సంస్థలు ఇప్పటికీ అంచనాకు రాలేకపోవడం ఇందుకు కారణంగా నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఏటా ఆగస్టు వచ్చిందంటే చాలు ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రాంగణ నియామకాల సందడి కనిపించేది. ప్రతిభావంతులైన యువశక్తిని ఎంపిక చేసుకునేందుకు పరిశ్రమలు, సంస్థలు పోటీ పడేవి. కాస్తా ఈసారి వెనుకంజ వేస్తున్నాయి. వివిధ దేశాల నుంచి ప్రాజెక్టుల రాకపై స్పష్టత లేనందున ఈ పరిస్థితి చోటుచేసుకుంది. జిల్లాలో 19 ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా ఏటా ఐదు వేల మందికి పైగా విద్యార్థులు పట్టా పుచ్చుకుని బయటకు వస్తున్నారు. వీరిలో ఉద్యోగ నియామక పత్రంతో వస్తున్న వారు ఆరు శాతం కూడా ఉండటం లేదు. తాజాగా ఏర్పడిన పరిస్థితుల్లో ఈ సంఖ్య మరింత తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నైపుణ్యం, భాష, భావ వ్యక్తీకరణ సామర్థ్యాలు మెరుగ్గా ఉంటేనే ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలను అందిపుచ్చుకోగలరని నిపుణులు పేర్కొంటున్నారు.

సంస్థలు, పరిశ్రమ వర్గాల అంతరంగమిదీ..

అభ్యర్థి పట్టా తీసుకొని బయటకు వచ్చాక శిక్షణ ఇచ్చి ఉద్యోగంలో చేర్చుకునే కంటే.. ఇంజినీరింగ్ విద్య పూర్తయ్యేసరికే అవసరాలు తీర్చగలిగేలా ఉండాలని సంస్థ, పరిశ్రమ వర్గాలు కోరుకుంటున్నాయి. ఈకారణంతోనే ప్రాంగణ నియామకాలు చేపడుతున్నాయి. అయితే ఉద్యోగాలు తగ్గినందున ఎంపిక చేసుకునే కొద్దిమందినైనా భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడేలా శక్తిసామర్థ్యాలున్న వారిని ఎంపిక చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నాయని అంటున్నారు. మూడో ఏడాది రెండో సెమిస్టర్ పూర్తి చేసుకున్న వారి ఎంపికకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. విద్యార్థికి నైపుణ్యంతో పాటు భావవ్యక్తీకరణ సామర్థ్యం, ఆంగ్లం, ఇతర

జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాలలు-	19
ఏటా బయటకొచ్చే విద్యార్థులు-	5000
ఉద్యోగాలతో బయటకొచ్చేవారు-	6 శాతం
గతేడాది ఉద్యోగ అవకాశాలు	1.75 లక్షలు
ఈ ఏడాది ఉద్యోగావకాశాలు	1.50 లక్షలు (నాస్కామ్ అంచనా)

భాషలపై పట్టు ఉండటం, నాయకత్వ లక్షణాలు, బృందంలో ఒకరుగా పనిచేయగల సామర్థ్యం, నేర్చుకోగలిగే సామర్థ్యం ఇవన్నీ ఎంపికకు కీలకమేనని చెబుతున్నారు. జిల్లాలోని విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం ఉన్నా భావ వ్యక్తీకరణ, సాంకేతిక నైపుణ్యానికి సంబంధించిన అంశాల్లో వెనుకబడిపోతున్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన వారే కాకుండా ఆంగ్ల మాధ్యమంలో చదివిన వారిలోనూ ఈ సమస్య ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈకారణంగానే ప్రాంగణ ఎంపికల్లో, క్యాంపస్ బయట జరిగే ఉద్యోగ ఎంపికల్లోనూ విఫలమవుతున్నారు. ఏటా ఐదువేల మంది ఉద్యోగార్థులు బయట అడుగిడుతున్నా వారిలో మూడొంతులు మించి ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించకపోవడానికి కారణం ఇదేనని నిపుణులంటున్నారు. కళాశాలలు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచే దిశగా దృష్టి సారించడం లేదు. ఆయా యాజమాన్యాలు



శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఇవిగో పంచ సూత్రాలు

అవగాహన: ఏ ఉద్యోగం కోసం వెళ్తున్నామో దానికి అవసరమైన నైపుణ్యాలు, లక్షణాలను ముందుగా తెలుసుకోవాలి. అందుకు తగినట్టు బయోడేటాను రూపొందించుకోవాలి. ఈ విషయంలో అభ్యర్థులు స్పందించిన తీరుకు కంపెనీలు ప్రాధాన్యం ఇస్తాయి.

రాతపరీక్ష: చాలామంది అభ్యర్థులు పరీక్ష అంటే తాము చదువుకున్న అంశాలకు సంబంధించి ఉండొచ్చని అనుకుంటారు. ఇది సరికాదు. అభ్యర్థులు ప్రాథమిక పరిజ్ఞానం, లోకజ్ఞానాన్ని మదింపు చేసేవిగా పరీక్ష ఉంటుంది.

ఆలోచన విధానం: రాసే ప్రతి అక్షరం మన ఆలోచన విధానానికి అద్దం పడుతుంది. బృంద చర్చ, ఇంటర్వ్యూల్లో మనం చెప్పే సమాధానాలు వ్యవహార తీరు మన దృక్పథాన్ని వెల్లడిస్తాయి. సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తే విజయం సాధించవచ్చు.

భావ వ్యక్తీకరణ: ఎంత పరిజ్ఞానం ఉన్నా దాన్ని సరిగ్గా వ్యక్తపరచకపోతే అంతా వ్యర్థం అవుతుంది. బృందచర్చలు, ముఖాముఖిలో చెప్పాలనుకుంటున్న విషయాన్ని ఎంత స్పష్టంగా అర్థమయ్యేలా చెబుతారన్నది కీలకం. అభ్యర్థులు చూపించే చొరవ, నాయకత్వ లక్షణాలు చురుకుదనం ఎంపికకు దోహదపడతాయి.

సాంకేతిక నైపుణ్యం: ముఖాముఖికి హాజరయ్యే విద్యార్థి తాను చదువుకున్న అంశాల్లో ఏదో ఒక సాంకేతిక విభాగంలో నైపుణ్యం కనబర్చాలి.

ప్రముఖ సంస్థల నిపుణులను ఆహ్వానించి విద్యార్థులకు కార్యశాలలు నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుంది. అయితే ఆ దిశగా ముందడుగు పడటం లేదు. కొన్ని కళాశాలల వారు విశ్వవిద్యాలయ గుర్తింపు, నాక్ మదింపు అంశాల దృష్ట్యా మొక్కుబడిగా సదస్సులు నిర్వహిస్తున్నారు.

నైపుణ్యానికే పట్టం



నేను సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం సాధించడానికి ఆంగ్లంపై పట్టు సాధించడమే కారణం. ముఖాముఖీలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్నాను. డిగ్రీ వరకు తెలుగు మీడియంలో చదివిన నేను పీజీలో ఆంగ్లం తీసుకుని శ్రమించాను. భాషా నైపుణ్యాన్ని పెంపొందించుకున్నాను. ఉద్యోగం సాధించినా కూడా బాధ్యతల్లో నైపుణ్యం కనబరచకపోతే ఉద్వాసన తప్పదు. ఉద్యోగాలు సాధించీ రెండు మూడు నెలల్లో ఉద్వాసనకు గురై వెనక్కి వచ్చేవారి సంఖ్య పెరుగుతోంది. సంస్థలు నైపుణ్యానికే పట్టం కడతాయి. అభ్యర్థులు ఆ విషయం గుర్తించాలి.

-గుత్తికొండ దుర్గారావు, సాఫ్ట్‌వేర్ అసోసియేట్, ఒమేగా హెల్త్‌కేర్

తొలి ఏడాది నుంచే పునాది పడాలి



బిడియం కారణంగానే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎక్కువగా అవకాశాలు చేజార్చుకుంటున్నారు. ఆత్మన్యూనతాభావం విడనాడి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి. ఇంజినీరింగ్‌లో చేరిన తొలి ఏడాది నుంచే మంచి పునాది వేయగలిగితే ప్రాంగణ ఎంపికల్లో కొలువు దక్కించుకునే అవకాశం ఉంటుంది. ఆంగ్లంలో మాట్లాడటం ఒక్కటే చాలదు. భావవ్యక్తీకరణ నైపుణ్యం, టెక్నికల్ స్కిల్స్ కూడా ఉండాలి. సామాజిక అంశాలపైనా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి. బృంద చర్చల్లో పాల్గొనడం మంచి ఫలితాలను ఇస్తుంది.

- డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, హెచ్ ఆర్‌డీ డైరెక్టర్, ప్లేస్‌మెంట్ అధికారి, శ్రీవైఎన్ కళాశాల, నరసాపురం

ఇ-పల్లె.. ప్రగతి మల్లె..!



ఉంగుటూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మీ సేవా కేంద్రం

మీ సేవ కేంద్రాల ఏర్పాటుతో తప్పనున్న వెతలు

ఉంగుటూరు న్యూస్‌టుడే

- ఉంగుటూరుకు చెందిన శిరీషా కుల ధ్రువీకరణ పత్రం కోసం కళాశాలకు సెలవు పెట్టి మీ సేవా కేంద్రానికి వెళ్లారు. అక్కడ జనం రద్దీగా ఉండటంతో చాలా సేపు వేచి ఉన్న అనుకున్న పని పూర్తికాలేదు.
- సత్యనారాయణ తన పురుగు మందుల దుకాణం, ఇంటి విద్యుత్తు బిల్లులు కట్టడానికి దుకాణాన్ని మూసి దూరంగా ఉన్న మీసేవా కేంద్రానికి వెళ్లారు. గంటల కొద్దీ వేచి ఉన్నాడు. అక్కడ రద్దీగా ఉంది. ఈలోగా సర్వర్‌లో అంతరాయం ఏర్పడింది. మర్నాడు వద్దామని ఇంటికి వెళ్లిపోయారు.
- పూర్ణయ్య యాంత్రీకరణ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రెండు, మూడు కిలో మీటర్ల దూరంలోని మీ సేవా కేంద్రానికి వెళ్లారు. దరఖాస్తుకు సంబంధించి కొన్ని పత్రాల నకళ్లను మరిచిపోయారు. తీరా ఇంటికి వచ్చే సరికి సాయంత్రమైంది.

మీ సేవా కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లే ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. మేజర్ పంచాయతీల్లో మీ సేవా కేంద్రాలు ఉండగా మైనర్ పంచాయతీల్లో అందుబాటులో లేనందున అవస్థలు తప్పడంలేదు. ఇక ఇలాంటి ఇబ్బందులు తొలగే అవకాశం ఉంది. జిల్లాలో 908 పంచాయతీలు ఉండగా. ప్రతి పంచాయతీ పరిధిలో మీ సేవా కేంద్రాలు ఏర్పాటుచేయనున్నారు. దీనికి సంబంధించి అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడానికి పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు.

అందుబాటులో 168 సేవలు

పంచాయతీ కార్యాలయాల్లో మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసేలా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఇప్పటికే సన్నాహాలు మొదలు పెట్టారు. ఆయా కేంద్రాల్లో 168 సేవలు అందించనున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లను నియమించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి అన్ని విషయాలను దస్త్రాల రూపంలో ఆన్‌లైన్లో నిక్షిప్తం చేస్తున్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతర పత్రాలను ఆన్‌లైన్లో నమోదు చేసి ఇవ్వనున్నారు. ప్రస్తుతం మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలన్నీ పంచాయతీల్లో ఏర్పాటు చేసే మీ సేవ ద్వారా కల్పించనున్నారు. అందించే సేవల వివరాలు, సమయం, తీసుకునే రుసుం తదితర వివరాలను పొందుపరిచారు. ప్రస్తుతం కొన్ని సేవలకు సంబంధించి ఫెక్సీలు సిద్ధం చేశారు. ఇప్పటికే కొన్ని పంచాయతీల్లో సేవలను అందిస్తున్నారు.

సమస్యలను అధిగమిస్తే..

పంచాయతీ కార్యాలయాల్లో మీ సేవా కేంద్రాల ఏర్పాటులో కొన్ని సమస్యలు ఏర్పడుతున్నాయి. కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కానీ కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వలేదు. మీ కోసం సంబంధిత వెబ్‌సైట్ తెరుచుకుంటుంది. తర్వాత నిక్షిప్తం చేసే విధానం తెలియక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. క్లస్టర్ పంచాయతీలకు మాత్రమే కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు. మైనర్ పంచాయతీల్లో కంప్యూటర్ సామగ్రి లేదు. ప్రతి పంచాయతీకి ఆపరేటర్లు అందుబాటులో లేరు. గ్రామాల్లో కేంద్రాలకు సంబంధించిన సేవలపై ప్రచారం కల్పించాల్సి ఉంది.

అన్నీ సిద్ధం చేశాం

మీ సేవకు సంబంధించి అని ఏర్పాట్లు చేశాం. ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. సిబ్బది అందుబాటులో ఉన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాం. అంతా బాగానే ఉంది.

- పి. సురేష్ కుమార్, పంచాయితీ కార్యదర్శి, ఉంగుటూరు

మహిళా ప్రగతి.. సాంకేతిక శక్తి

జిల్లా మహిళలు డిజిటల్ అక్షరాస్యత దిశగా అడుగులు వేస్తున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలు ఇప్పటికే పలు రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తున్నారు. వీరు మరింత ప్రగతి సాధించాలంటే కంప్యూటర్ వినియోగం గురించి అవగాహన పొందాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా అవసరమైన సాంకేతిక అక్షరాస్యత (డిజిటల్ లిటరసీ) కార్యక్రమాలను డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.



డిజటల్ అక్షరాస్యత దిశగా అడుగులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే

జిల్లాలో ప్రస్తుతం అక్షరాస్యత 72 శాతంగా ఉంది. నూరుశాతం అక్షరాస్యత కార్యక్రమాల్లో భాగంగా డ్వాక్రా సంఘాల మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 64,000 డ్వాక్రా సంఘాలు పనిచేస్తున్నాయి. వీటిలో 6.54 లక్షల మంది సభ్యులుగా ఉన్నారు. వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనేది లక్ష్యం. మొత్తం సభ్యుల్లో 5వ తరగతి, ఆపైన చదువుకున్నవారు 4 లక్షల మంది వరకు ఉన్నారు. వీరిలో తొలుత 1.20 లక్షల మందికి సాంకేతిక అక్షరాస్యత అందించాలని నిర్ణయించారు. 2016 జనవరిలో సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో 160 పీపీసీ కేంద్రాల ద్వారా డ్వాక్రా మహిళలకు సాంకేతిక అక్షరాస్యతపై శిక్షణ అందిస్తున్నారు. ఎస్‌హెచ్‌జీలలో బాగా చదువుకున్న 500 మందిని ఎంపికచేసి ఇతర మహిళలకు శిక్షణ అందించారు. ఇలా తొలివిడతలో 1.20 లక్షల మందికి సాంకేతిక అక్షరాస్యతపై 2016 మార్చి వరకు శిక్షణ అందించారు.



పరీక్ష రాస్తున్న వయోజనులు (దాచిన చిత్రం)

లక్ష్యాలు ఇవీ..

- స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ప్రతి మహిళ కంప్యూటర్‌ను వినియోగించేలా చేస్తారు.
- ఫేస్‌బుక్ ఖాతాను ప్రారంభించేలా చేయడంతోపాటు బస్సు టికెట్లను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలుచేసేలా చేస్తారు.
- సభ్యుల మధ్య ఆన్‌లైన్ ద్వారా సమాచార మార్పిడి (ఛాటింగ్) చేస్తారు.
- డ్వాక్రా మహిళలు తయారుచేసిన వివిధ రకాల వస్తువులను ఇ-కామర్స్ విధానం ద్వారా విక్రయించుకునేలా చేస్తారు.

2.80 లక్షల మందికి శిక్షణ

జిల్లాలో తొలివిడత నిర్వహించిన సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమాలపై రూపొందించిన డాక్యుమెంటరీని ముఖ్యమంత్రి చంద్రబాబు నల్లజర్ల మండలం జగన్నాథపురం పర్యటన సందర్భంగా వీక్షించారు. తరువాత ఇతర జిల్లాలో కూడా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 'టాటా ట్రస్ట్'కు ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. సదరు ట్రస్ట్ ద్వారా జిల్లాలో 360 మంది 'అంతర్జాల సాథీలను' నియమించారు. ప్రతి సాథీకి ఒక చరవాణి, ట్యాబ్ చొప్పున పంపిణీచేసి వాటికి డేటా కార్డుతో అంతర్జాల సదుపాయాన్ని కల్పించారు. వీరి ఆధ్వర్యంలో జిల్లాలో రెండోవిడత కింద గతంలో శిక్షణ పొందిన 1.20 లక్షల మంది డ్వాక్రా మహిళలకు మరోమారు సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించారు. వీరందరికీ ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహించగా 75 వేలమంది ఉత్తీర్ణత సాధించారు. అనుత్తీర్ణులైన 75 వేల మంది మహిళలకు మరోమారు శిక్షణ ఇచ్చి 'టాటా కనెక్టింగ్ యాప్' ద్వారా ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇంకా మిగిలి ఉన్న 2.80 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలకు కూడా సాంకేతిక అక్షరాస్యతపై శిక్షణ తరగతులను 2017 జూన్ వరకు నిర్వహించారు. వీరికి కూడా త్వరలోనే ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు.

చదువురాని మహిళలు 65 వేల మంది..

జిల్లాలో డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారిలో చదువురాని వారు 65 వేల మంది ఉన్నట్లు గుర్తించారు. వీరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. డీఆర్‌డీఏ, వయోజన విద్యాశాఖ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో వీరికోసం అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిలో శిక్షణ పొందిన మహిళలకు జిల్లా వయోజన విద్యాశాఖ ద్వారా 2017 మార్చి 17న రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 56 వేల మంది హాజరుకాగా 44 వేల మంది ఉత్తీర్ణులయ్యారు. గైర్హాజరైన 11 వేల మందికి ఈనెల 20న 740 కేంద్రాల్లో మళ్లీ పరీక్ష నిర్వహించారు. లెవెల్-ఎ స్థాయి పరీక్షలో మహిళలు ఉత్తీర్ణులైతే 3వ తరగతి పూర్తిచేసినట్లు నిర్ధరిస్తారు. వీరికి లెవెల్-బి స్థాయి పరీక్షను ఈ ఏడాది నవంబరు 30న నిర్వహించనున్నారు. దీనిలో ఉత్తీర్ణులైతే 5వ తరగతి పూర్తి చేసినట్లు పరిగణిస్తారు. లెవెల్-బీ స్థాయి పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సాంకేతిక అక్షరాస్యతపై శిక్షణ అందిస్తారు.

ప్రతి గ్రామ సంఘానికి ఒక భవనం

డ్వాక్రా మహిళల కోసం ప్రతి గ్రామ సంఘానికి ఒక భవనం చొప్పున నిర్మించాలని నిర్ణయించారు. జిల్లాలో 909 గ్రామ పంచాయతీలుండగా వాటిలో తొలివిడతగా 600 గ్రామాల్లో భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. ఒక్కోదానికి రూ.15 లక్షలను వెచ్చించనున్నారు. ఈ మొత్తంలో ఉపాధి హామీ పథకం కింద రూ.7 లక్షలు, డ్వాక్రా మహిళలు ధాన్యం కొనుగోళ్ల ద్వారా పొందిన కమీషన్ నుంచి రూ.8 లక్షలను కేటాయించనున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వీటిని నిర్మించనున్నారు. మిగిలిన 309 పంచాయతీల్లో దశలవారీగా భవన నిర్మాణాలను చేపడతారు. నిర్మాణం అనంతరం ఒక్కో భవనంలో 10 కంప్యూటర్లు, 5 ట్యాబ్‌లు, కుట్టు యంత్రాలు, గ్రంథాలయాలను ఏర్పాటుచేస్తారు. ఇలా అన్ని వసతులతో భవనాలు ఏర్పాడిన తర్వాత డ్వాక్రా మహిళలు పూర్తిస్థాయిలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విధానాలను అమలుచేస్తారు.


నూరు శాతం సాధనే లక్ష్యం



జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు నూరు శాతం సాంకేతిక అక్షరాస్యత సాధించాలనేది మా లక్ష్యం. దీని కోసం తగిన కార్యచరణ ప్రణాళికను అమలుచేస్తున్నాం. డీఆర్‌డీఏతోపాటు వయోజన విద్యాశాఖ, మెప్మా అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నారు. జిల్లాలో డ్వాక్రా మహిళలంతా సాంకేతిక అక్షరాస్యులుగా మారిననాడు సాంకేతిక విప్లవానికి నాంది పలికినట్లవుతుంది.

- కె.శ్రీనివాసులు, ప్రాజెక్టు సంచాలకుడు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

హాయ్! బుజ్జీ!!



2034లో మీ దగ్గరా చూడొచ్చు!

◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం

....



టీచర్: రాముూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు ☐☐
2. Beatలో తిను ☐☐☐
3. Teamలో తేనీరు ☐☐☐
4. Stageలో వయసు ☐☐☐
5. Priceలో మంచు ☐☐☐
6. Partలో కళ ☐☐☐
7. Phoneలో ఒకటి ☐☐☐
8. Earthలో చెవి ☐☐☐

- ఎస్. మణెమ్మ, కాజీపేట


పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?



జవాబులు: బొమ్మలో ఉన్నవే: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది అందులోనే ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear

ప్రకృతి హితం.. జన సమ్మతం..!



➠ మట్టితో భారీ గణపతి విగ్రహాల తయారీ
➠ ఉచిత పంపిణీకి వేలాది ప్రతిమలు సిద్ధం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణ హితంగా జరుపుకొనేందుకు భక్తజనం ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది భారీ విగ్రహాలను సైతం మట్టితోనే రూపొందిస్తున్నారు. ఏలూరు నగర పరిధిలో రామకోటి, కుండీ కూడలి, గోషాయి సిద్ధలింగదేవర మఠం ప్రాంతాల్లో భారీ గణపతి విగ్రహాలను మట్టితోనే చూడముచ్చటగా రూపొందిస్తున్నారు. మరోపక్క గృహాల్లో పూజల కోసం ఉచితంగా పంపిణీ చేసేందుకు దాతలు వేల కొద్దీ మట్టి ప్రతిమలను సిద్ధం చేస్తున్నారు.



వివిధ ప్రాంతాలకు తరలించేందుకు మట్టి విగ్రహాలు సిద్ధం చేస్తున్న కళాకారులు

★ ఏలూరు అగ్రహారంలో శ్రీరామకోటి ప్రాంగణంలో జైగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 22 అడుగుల మట్టి విగ్రహాన్ని బెంగాలీ శిల్పులతో తయారుచేయించారు. గంగానది నుంచి తెప్పించిన మట్టితో పాటు వెదురు, గడ్డిని దీని తయారీకి వినియోగించారు. ఈనెల 25 నుంచి సెప్టెంబరు 4 వరకు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. సెప్టెంబరు 2న కల్యాణోత్సవం నిర్వహిస్తారు. స్వామి నివేదనకు 100 కిలోల మహాలడ్డూ చేయిస్తున్నారు.

★ పడమరవీధిలో పానకాల ఆంజనేయస్వామి భక్తబృందం ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు 3 వేల మట్టి ప్రతిమలను తయారు చేయించారు. ఈనెల 24న ఉదయం 10 గంటలకు ఆలయం వద్ద ఈ ప్రతిమలను, వ్రతవిధానం పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని కార్యనిర్వాహకులు ఎంవీ ఆర్ఎన్ శర్మ, కొడాలి శ్రీనివాస్ తెలిపారు. అగ్రహారరో పిసపాటివారివీధిలో కూడా వీటిని ఉచితంగా అందజేస్తామన్నారు.



★ మెయిన్‌బజార్ కుండీ సెంటర్ వద్ద గణేష్ చౌరస్తాలో శ్రీహేలాపురి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 27 అడుగుల మట్టి వినాయకుడి విగ్రహాన్ని తయారు చేయిస్తున్నారు. ఇక్కడ 25 నుంచి సెప్టెంబరు 4 వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. సెప్టెంబరు 2న లక్ష్మీగణపతి హోమం, స్వామి వారి కల్యాణం, 9న మహాన్నసమారాధన చేస్తారు. స్వామికి 108 కిలోల మహాలడ్డు నివేదనకు తయారు చేయిస్తున్నారు.



★ తూర్పు వీధి గోషాయి సిద్ధ లింగదేవర మఠం వద్ద 33 అడుగుల భారీ మట్టి వినాయక విగ్రహం తయారు చేయిస్తున్నారు. ఈనెల 25 నుంచి సెప్టెంబరు 14 వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. 25న చవితి, సెప్టెంబరు 6న లక్ష్మీగణపతిహోమం, 9న నగరోత్సవం, స్వామి కల్యాణం నిర్వహిస్తామని ఆలయ ఛైర్మన్ రామనపూడి శివ తెలిపారు.

మది నిండుగ.. పర్యావరణ పండుగ..

'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాలల్లో చిన్నారులకు పోటీలు

లింగపాలెం, కామవరపుకోట, చింతలపూడి గ్రామీణ, న్యూస్‌టుడే: పర్యావరణ హితాన్ని కాంక్షించే గణపయ్య పండుగకు చిన్నారులు సిద్ధమయ్యారు. వాతావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తున్న హానికారక రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను, రంగులను వాడబోమంటూ విద్యార్థులంతా ప్రతినబూనారు. ఈ ఏడాది మట్టి గణపయ్యలతోనే వినాయకచవితి నిర్వహిస్తామంటూ పలువురు చిన్నారులు తమ అభిమతాన్ని చాటి చెబుతున్నారు. జిల్లాలోని పలు చోట్ల 'ఈనాడు' నేతృత్వంలో మట్టి విగ్రహాల వినియోగంపై పిల్లలకు అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. మట్టితో, వివిధ రకాల పిండి పదార్థాలతో రూపొందించిన గణపతి ప్రతిమలు చిన్నారుల్లోని ప్రతిభకు అద్దంపట్టాయి. మంగళవారం లింగపాలెం మండలంలోని నాలుగు పాఠశాలల్లో చిన్నారులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు 'మాతృభూమి స్వచ్ఛసేవా ట్రస్టు' వారు ప్రశంస పత్రాలు, బహుమతులు అందించారు.



చిన్నారులకు బహుమతులు అందిస్తున్న దాతలు, ఉపాధ్యాయులు

మైదాతో గణపతికి రూపం...



ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనల మేరకు మట్టితో గణపయ్య విగ్రహం రూపొందించాలనుకున్నాను. అందరూ మట్టితో చేస్తారు. పర్యావరణానికి హాని లేకుండా విశేషంగా చేయాలనిపించి మైదా పిండిని ఎంచుకున్నాను. వెంటనే ఇంట్లో ఉన్న సుమారు 500 గ్రాముల మైదా పిండికి దుకాణం నుంచి తెచ్చిన కొంత మైదాను జత చేసి ప్రతిమను తయారు చేశాను. సుమారు గంటన్నర పాటు విగ్రహం తయారీకి సమయం పట్టింది. కేవలం నీరు, మైదా పిండితో రూపం వచ్చింది. అందంగా తీర్చిదిద్దేందుకు పసుపు, కుంకుమ వినియోగించాను.

- సి.హెచ్.స్యామ్యూల్, పదో తరగతి(వేములపల్లి)

పసుపుతోనే అలంకరణ..



ఇంటి ఆవరణలో ఉన్న మట్టిని వినియోగించి విఘ్నేశ్వరుని విగ్రహాన్ని రూపొందించాను. విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు దుకాణదారులు రంగులు అద్దుతున్నారు. అవి హాని చేకూర్చేవని ఉపాధ్యాయులు చెప్పడంతో ఇంట్లో ఉన్న పసుపు, గందంకు పలు రకాల పిండి పదార్థాలు జత చేసి కొత్త రంగును తయారు చేశారు. ఆ రంగుతో విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దాను. ఈ ఏడాది ఈ విగ్రహంతోనే పండుగ చేసుకుందామని అనుకుంటున్నాను.

- పి.జ్యోతికృష్ణ, 7వ తరగతి(ఆశన్నగూడెం)

ప్రజలందరూ కలిసి ఉండాలి...



కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి మెలిసి జీవించాలి. పండుగలను ఉత్సాహంగా చేసుకోవటంలో ఉద్దేశం అందరూ కలిసి మెలిసి ఉండాలన్నదే. వినాయకచవితి పండుగలో ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని పర్యావరణ హితాన్ని కాంక్షించాలని వినాయకుని ప్రతిమను మట్టితో రూపొందించాను. ఎంతో ఇష్టంతో నాలుగు గంటల పాటు శ్రమించి చిన్న గణపయ్యను తయారు చేశాను. అందంగా గణపయ్య ప్రతిమను తీర్చిదిద్దానని అందరూ అభినందించారు.

- షేక్.దర్గాభీ, 7వ తరగతి (వేములపల్లి)

సులభంగా...



మట్టి గణపయ్యను రూపొందించిన తరువాత అలంకరణకు ఇంట్లో ఉండే ఉపకరణాలను వినియోగించాను. తక్కువ ఖర్చుతో పండుగను సరదాగా సంతోషంగా చేసుకోవాలనేది నా ఉద్దేశం. ఉత్సవాల్లో దుబారా ఖర్చులు, మద్యం, హానికారక టపాసులతో ప్రజలకు ఇబ్బందులతోపాటు ఖర్చు అధికంగా అవుతోంది. అందుకే ఇంట్లో అందుబాటులో ఉన్న వాటితో మట్టి గణపయ్యకు అలంకరణ చేశాను.

- డి.జ్యోతిశ్రీ, 6వ తరగతి(వేములపల్లి)

మట్టితోనూ భారీ గణపయ్య...



గ్రామాల్లో పట్టణాల్లో అందరూ భారీ గణపయ్య విగ్రహాలు పెట్టేందుకు పోటీపడుతున్నారు. మట్టితోనే పెద్ద ప్రతిమలు తయారు చేయవచ్చని ఈ విగ్రహాన్ని తయారు చేశాను. గ్రామాల్లో జిగురు మట్టి అందుబాటులో ఉంటుంది. దీంతో రైతులు అందరూ కలిసి విగ్రహం రూపొందిస్తే ప్రయోజనం ఉంటుంది. మట్టిని మాత్రమే వినియోగించి గణపయ్యను తయారు చేయడం చాలా సంతోషాన్నిచ్చింది. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉంది.

- టి.ప్రకాష్, పదో తరగతి(భోగోలు)

యువజన విభాగం జాతీయ ఉపాధ్యక్షుడిగా కామేష్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: అఖిలభారత బ్రాహ్మణ సమాఖ్య యువజన విభాగం జాతీయ ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన సూరంపూడి కామేష్ నియమితులయ్యారు. సమాఖ్య జాతీయ సదస్సును ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో నిర్వహించినట్లు కామేష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆ సదస్సులో యువజన విభాగం జాతీయ ఉపాధ్యక్షుడిగా తనను నియమించినట్లు వెల్లడించారు. కామేష్ ప్రస్తుతం బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్నారు. రాబోయే రోజుల్లో బ్రాహ్మణ వర్గాల అభివృద్ధికి తనవంతు సేవలు అందిస్తానని, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా కామేష్ తెలిపారు.



నియామకపత్రం అందుకుంటున్న కామేష్

దూరవిద్య విధానం ఎంతో ఉపయుక్తం: డీఈవో

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: మధ్యలో చదువు మానేసినవారికి దూరవిద్య విధానం ఎంతో ఉపయుక్తమని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ఎస్ గంగాభవాని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీవోఎస్ఎస్) ఏఐ సమన్వయకర్తలకు పునఃశ్చరణ తరగతులను ఏలూరు డీఈవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాభవాని మాట్లాడుతూ ఏవిధమైన విద్యార్హత లేనివారు దూరవిద్య విధానంలో పదో తరగతి పూర్తి చేయవచ్చన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై చదువు కొనసాగించలేకపోయినవారు ఇంటర్మీడియట్ చదివే అవకాశాన్ని ఏపీవోఎస్ఎస్ కల్పించిందని పేర్కొన్నారు. దూరవిద్య కోర్సులపై అభ్యర్థులకు ఏఐ సమన్వయకర్తలు తగిన అవగాహన కల్పించడం ద్వారా ప్రవేశాల సంఖ్యను పెంచాలని చెప్పారు. ఏపీవోఎస్ఎస్ రాష్ట్ర సమన్వయకర్త కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2017-18 విద్యాసంవత్సరానికిగాను దూరవిద్య విధానంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి ఈనెల 31వ తేదీ వరకు గడువుందని తెలిపారు. అభ్యాసలకు నిర్ణీత కాలనిర్ణయ పట్టిక ప్రకారం వారాంతపు తరగతులు నిర్వహించాలని ఏఐ సమన్వయకర్తలకు చెప్పారు. అనంతరం దూరవిద్య అభ్యాసకుల కోసం రూపొందించిన పుస్తకాలను ఏఐ సమన్వయకర్తలకు అందజేశారు. దూరవిద్య కోర్సులపై అవగాహన కోసం ప్రదర్శన నిర్వహించారు. ఏపీవోఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త డి.పుష్పావతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



దూరవిద్య ప్రవేశాలపై ఏలూరులో అవగాహన ప్రదర్శన

కోస్తా జిల్లాల అథ్లెటిక్స్ ఫలితాలు

రెండో రోజు విజేతలు వీరే

పెదవేగి, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయలో కోస్తా జిల్లాల అథ్లెటిక్స్, ప్రదర్శన మంగళవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు క్రీడల్లో ఎంపికలు నిర్వహించారు. అదే విధంగా ఆరు అంశాలకు సంబంధించిన ప్రదర్శన చేశారు. ప్రిన్సిపల్ జి.మల్లికార్జునబాబు పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. పోటీలలో గెలుపొందిన వారు హైదరాబాదు రీజియన్ పరిధిలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. పోటీలలో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి.



ట్రిపుల్ జంప్ చేస్తున్న విద్యార్థి

బాలికల విభాగంలో:

ఐదు కిలో మీటర్లు నడకలో అండర్-17 విభాగంలో ఎం.హర్షిత(యానం) ప్రథమ, రుచిక(పశ్చిమగోదావరి) ద్వితీయ స్థానాలు పొందారు. అండర్-19 విభాగంలో హేమసంజన(పశ్చిమగోదావరి) ప్రథమ స్థానంలో నిలిచింది.

3 కిలో మీటర్లు పరుగులో అండర్-17 విభాగంలో లిఖిత(పశ్చిమగోదావరి) ప్రథమ, సుస్మిత(పశ్చిమగోదావరి) ద్వితీయ స్థానాలు సాధించారు. అండర్-19 విభాగంలో శ్రావణి, రుచిక(పశ్చిమగోదావరి) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

ట్రిపుల్ జంప్‌లో అండర్-17 విభాగంలో సాయిశివానీ(విశాఖపట్టణం) ప్రథమ, అండర్-19 విభాగంలో యామిని(విశాఖపట్టణం) ప్రథమ స్థానాల్లో నిలిచారు.

జావెలిన్‌త్రోలో అండర్-19 విభాగంలో పుష్పలత(విశాఖపట్టణం) ప్రథమస్థానంలో నిలిచింది.

బాలుర విభాగంలో:

ఐదు కిలో మీటర్లు నడకలో అండర్-17 విభాగంలో వీరేశ్, సునంద్(పశ్చిమగోదావరి) ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచారు. అండర్-19 విభాగంలో రతన్‌రాజు, వెంకటేశ్వర్లు(గుంటూరు) ప్రథమ,. ద్వితీయ స్థానాలు సాధించారు.

ఐదు కిలో మీటర్లు పరుగులో అండర్-17 విభాగంలో హరి(గుంటూరు) ప్రథమ, వంశీకృష్ణ(విశాఖపట్టణం) ద్వితీయ స్థానాలు సాధించారు.

ట్రిపుల్ జంప్‌లో అండర్-17 విభాగంలో బద్రినాయక్(గుంటూరు) ప్రథమ, శ్రీను(విశాఖపట్టణం) ద్వితీయ స్థానాలు పొందారు. అండర్-19 విభాగంలో బాలకృష్ణ(శ్రీకాకుళం) ప్రథమ స్థానం సాధించాడు.

జావెలిన్‌త్రోలో అండర్-17 విభాగంలో భరత్‌దేవ్(విశాఖపట్టణం) ప్రథమ, సంజిత్‌కుమార్(శ్రీకాకుళం) ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అండర్-19 విభాగంలో రఘు(విశాఖపట్టణం) ప్రథమస్థానంలో నిలిచారు.

నగదు రహిత విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన



సిబ్బందికి అవగాహన కలుగజేస్తున్న సీఎండీ ఎంఎంనాయక్, పక్కన డైరెక్టర్లు

గురుద్వారా, న్యూస్‌టుడే : విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు ఏపీఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థతో అనుసంధానమైన బీహెచ్ఐఎం - యూపీఐ, భారత్‌క్యూఆర్ యాప్‌లకు విస్తృత ప్రచారం కల్పించాలని సంస్థ సిబ్బందికి సీఎండీ ఎంఎం నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం గురుద్వారా దరి కార్పొరేట్ కార్యాలయంలో ఏటీసీ భవనంలో సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి ఈఆర్‌వో, రెవెన్యూ, క్యాషియర్లకు ఇచ్చిన శిక్షణలో సీఎండీ మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. సులభతరంగా, సమయం వృథా కాకుండా విద్యుత్ బిల్లులను చెల్లించే విధానాల్ని వినియోగదారులకు తెలియజేయాలన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు చెల్లింపులు వంద శాతం నగదు రహితంగా జరగాలనే ఉద్దేశంతో ఈ యాప్‌లను ప్రారంభించామన్నారు. వీటిని వినియోగదారులు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్ని ఏవో, ఏఏవో, జేఏవో కిందిస్థాయి సిబ్బంది వరకు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ యాప్‌లను వినియోగించుకునే విధానాలపై సందేహాలున్న వినియోగదారులు సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 1912కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. డైరెక్టర్లు టీవీఎస్ చంద్రశేఖర్, సీజీఎం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెఠ్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్ పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్ పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)

గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)

హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)

ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)

జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా. 4:00)

బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)

విహారి (మ.12:00, సా.6:30, రా. 10:00)

హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా. 7:00)

బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: ఆగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా చెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ హరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO — ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

మునగ సాగులో మెలకువలు



మునగను ఏక, బహువార్షిక పంటగా సాగు చేసుకోవచ్చు. ఎర్రనేలలు అత్యంత అనుకూలం. నేల ఉదజని సూచిక 60-80 వరకూ ఉన్నా పండించవచ్చని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త పి.సుమన్‌బాబు తెలిపారు.

మునగాకులో లభించే పోషకాలు: రాయలసీమతో పాటు తెలంగాణ ప్రాంతంలో ఆకుకూరగా మునగాకును వినియోగిస్తారు. పాలలో ఉండే కాల్షియం, నారింజ కాయల్లో లభించే 'సి' విటమిన్, అరటిలోని పొటాషియం కంటే, క్యారెట్‌లోని విటమిన్ 'ఎ' కంటే అధికంగా మునగాకులో పోషకాలు ఉంటాయి.

ఏక వార్షిక రకం పీకేఎం–1 : ఈ రకాన్ని ఎకరానికి 250 గ్రాములు గింజల చొప్పున నేరుగా పొలంలో విత్తుకోవచ్చు లేదా పాలిథిన్ సంచుల్లో విత్తి, ఆ తర్వాత వాటిని పొలంలో నాటుకోవచ్చు.

బహువార్షిక రకాలైన జాఫ్నా రకాన్ని 90-100 సెం.మీ. పొడవు 5-8 సెం.మీ. మందం గల కొమ్మలు నాటి వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు అవసరమవుతాయి. సెప్టెంబర్ వరకూ నాటుకోవచ్చు.

మొక్క నాటే ప్రతీ గుంతలో 10 కిలోల పశువుల ఎరువు, 250 గ్రా. వేపపిండి, సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి. నాటిన 3, 6, 9 నెలలకు ఒకసారి ఒక్కో మొక్క వద్ద 100 గ్రాములు యూరియా, 80 గ్రాములు ఎమ్‌వోపీ వేసి నీరు పెట్టాలి. విత్తిన 90వ రోజు జిబ్బరెల్లిక్ ఆసిడ్ ద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా కాయపొడవు, బరువు, గుజ్జు, విత్తన శాతం పెరుగుతుంది.

విత్తనం మొలకెత్తే వరకూ మూడు రోజులకు ఒకసారి నీటి తడివ్వాలి. తర్వాత 10-15 రోజులకు ఒకసారి ఇస్తే సరిపోతుంది. మొక్కల వరుసల మధ్య అంతర పంటలుగా అలసంద, బెండ, వంగ, బీన్స్ మొదలైన వాటిని పండించవచ్చు.

మొక్కలు 75 సెం.మీ. ఎత్తు పెరిగిన తర్వాత, నాటిన 60-90 రోజుల్లోపు చివరి అంచులు తుంచివేయాలి.

మునగ చెట్టులో ప్రతీ భాగం ఉపయోగపడుతుంది. మునగ విత్తనాలు పొడిచేసి నీటిలో వేస్తే, దాని కొయాగ్యులెంట్ క్రియతో నీటిలోని మట్టిని అడుగు భాగానికి పంపించవచ్చు. 90 శాతం బాక్టీరియా, వైరస్‌లను వేరు చేసి నీటిని శుద్ధి చేస్తుందని నిరూపణ అయింది.

ఈ చెట్టు, బెరడు, వేర్లు, కాయలు, పూత, ఆకులు, విత్తనాలు, జిగురు వైద్య రంగంలో రుమాటిసమ్, విషపు కాట్లు, గుండె, రక్త ప్రసరణకు ఉపయోగిస్తున్నారు.

వేర్ల నుంచి తీసిన రసాన్ని నోటిపూత, దంతాలు, చిగుళ్లలకు సంబంధించిన నొప్పిని నివారించేందుకు వినియోగించవచ్చు.

ఆకులు నూరగా వచ్చిన మిశ్రమాన్ని పూయడంతో మనిషి శరీరంపై పడిన గాయాలు తొందరగా మానతాయి. మునగ పువ్వులు, ఆకులు, వేర్లను క్యాన్సర్ నిరోధకంగా వినియోగిస్తున్నారు. పక్వానికి రాని మునగ కాయలతో వండిన కూర తింటే, కడుపులోని నులి పురుగులు నశిస్తాయి.

– న్యూస్‌టుడే, ఉండి

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ప్రధానంగా ఉష్ణమండల పంట. ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ ఏర్పడే దశలో అధిక తేమ, 50-75 సెం.మీ. వర్షపాతం సీతాఫలం పంటకు అనుకూలం. చౌడు, క్షార గుణం కలిగిన నేలల్లో మినహా అన్ని రకాల నేలల్లోనూ సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు సైతం సీతాఫలం సాగుకు అనుకూలం.

మొక్కలు నాటే విధానం: 60×60×60 సెంటీమీటర్ల పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రాముల ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కొమ్మల కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి. అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి.

మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రాములు నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.

ఉండిలో జాతీయ రహదారి సర్వే ..!

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కదిలొచ్చిన సర్వేయర్లు

విస్తరణ పనుల కోసం గృహాలు తొలగించొద్దంటున్న బాధితులు



ఉండి ఎన్నార్పీఅగ్రహారం జాతీయ రహదారిలో సర్వే చేస్తున్న సర్వే అధికారులు

కలిసిపూడి, ఎన్నార్పీఅగ్రహారం, చెరుకువాడ (ఉండి), న్యూస్‌టుడే: జాతీయ రహదారి విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు ప్రతిపాదించిన ప్రాంతాల్లో సర్వే తుది దశకు చేరింది. ఆయా పనుల తీరును మండల తహశీల్దార్ వై.దుర్గాకిశోర్, మండల రెవెన్యూ కార్యాలయ పర్యవేక్షకుడు శ్యామ్ మంగళవారం పరిశీలించారు. అయితే సర్వే జరుగుతున్న తీరు పట్ల ఉండి, ఎన్నార్పీఅగ్రహారం, చెరుకువాడ తదితర ప్రాంతాల్లో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలుత రైల్వే పైవంతెన పేరిట వచ్చారని, కొన్ని రోజుల నుంచి రహదారి విస్తరణ సర్వే అంటూ హద్దులు నిర్ణయిస్తున్నారని ఉండి కొత్తపేటకు చెందిన వారు మండల తహశీల్దార్ దుర్గాకిశోర్ ఎదుట వాపోయారు. జాతీయ రహదారి విస్తరణ నివాసాల మధ్య కాకుండా వ్యవసాయ క్షేత్రాల గుండా చేయాలని విజ్ఞప్తిచేశారు. దిగమర్రు-పామర్రు 165 జాతీయ రహదారి విస్తరణ నిమిత్తం జిల్లాలోని ఏడు మండలాల్లో 29 గ్రామాల పరిధిలో భూసేకరణకు జిల్లా అదనపు సంయుక్త కలెక్టర్ షరీఫ్ ఆధ్వర్యంలో సర్వే జరుగుతోంది. ఉండి మండలంలో 9.050 కిలోమీటర్ల పరిధిలో భూసేకరణ చేయాలని గుర్తించారు.



ఉండి కొత్తపేటలో హద్దులు పరిశీలిస్తున్న అధికారులు

ఒకేసారి నలుగురు సర్వేయర్లతో హద్దులు

ఉండిలో జాతీయ రహదారి విస్తరణ సర్వేని ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఆదేశించారు. ఇటీవల మండల సర్వేయర్ గాలిబ్ పదోన్నతిపై రాజమహేంద్రవరానికి వెళ్లడంతో సర్వే ప్రక్రియకు కొంత అవరోధం ఏర్పడింది. దీంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా నలుగురు సర్వేయర్లు మల్లికార్జునరావు, నాగబాబు, నాగభూషణం, ఎండీ షమీర్‌లను ఉండికి పంపారు. వీరితో పాటు ఉండి, చెరుకువాడ, కలిసిపూడి, ఎన్నార్పీఅగ్రహారం, వాండ్రం, ఉప్పులూరు వీఆర్‌వోలు, జాతీయ రహదారుల శాఖ అధికారులు దగ్గరుండి సర్వే జరిపిస్తున్నారు. వాండ్రం, కలిసిపూడి, చెరుకువాడల్లో పూర్తయినట్లు ఉండి తహశీల్దార్ తెలిపారు. ఉండిలో 80, ఎన్నార్పీఅగ్రహారంలో 60 శాతం పూర్తయినట్లు వివరించారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిస్తున్నామని చెప్పారు. ఉండి, ఎన్నార్పీఅగ్రహారం ప్రాంతాల్లో బాధితుల నుంచి కొన్ని విజ్ఞాపనలు అందాయని, ఈఅంశాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

విద్యార్థి ఆత్మాహత్యాయత్నం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: తండ్రి మందలించారనే కారణంతో ఓ విద్యార్థి సోమవారం రాత్రి ఆత్మాహత్యా యత్నానికి పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. టి.నర్సాపురం మండలం మధ్యాహ్నాపు వారిగూడెం గ్రామానికి చెందిన కార్తీక్ బొర్రంపాలెం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. సరిగా చదవకపోవడంతో తండ్రి మందలించారు. దీంతో కార్తీక్ ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. రాత్రికి ద్వారకాతిరుమల దేవస్థానంలో సేదతీరాడు. సోమవారం సాయంత్రం పెట్రోలు బంకు వద్ద పెట్రోలు కొనుగోలు చేశాడు. స్థానిక టోల్‌గేట్ సమీపంలోని నిర్జన ప్రదేశంలోకి వెళ్లి పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. మంటల బాధ తట్టుకోలేక పరుగులు తీయగా స్థానికులు మంటల్ని అదుపుచేశారు. వారి సమాచారం మేరకు 108 సిబ్బంది వచ్చి విద్యార్థిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాపు చేస్తున్నట్లు ఎస్‌ఐ వీర్రాజు తెలిపారు.

తప్పిపోయిన బాలుడికి ఆశ్రయం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు రైల్వేస్టేషన్ వద్ద మానసిక వైకల్యం, చెవిటి సమస్యలతో బాధపడుతున్న 12 ఏళ్ల బాలుడు తప్పిపోయి తిరుగుతుండగా రైల్వేపోలీసులు మంగళవారం గుర్తించారు. వారి సమాచారం మేరకు ఆ బాలుడిని తీసుకువచ్చి చైల్డ్‌లైన్‌లో ఆశ్రయం కల్పించినట్లు చైల్డ్‌లైన్, సోషల్ సర్వీస్ సెంటరు డైరెక్టర్ ఫాదర్ అద్దంకి రాజు తెలిపారు. బాలుడు తన చిరునామాను తెలియజేయలేకపోతున్నాడని.. ఇతడి ఆచూకీ తెలిసిన వారు చైల్డ్‌లైన్ 1098కు గానీ, 08812-221052కు గానీ ఫోన్‌చేసి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.



తప్పిపోయిన బాలుడు

ఉప్పులూరు చిన్నారులకు మహిళా కమిషన్ అండ!

'ఈనాడు' కథనంలో కదిలిన అధికార యంత్రాంగం



ఉప్పులూరులో చిన్నారులతో మాట్లాడుతున్న మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి

ఉండి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులను కోల్పోయి.. అనాథలుగా మారిన చిన్నారులకు ఆదుకునేందుకు రాష్ట్ర మహిళా కమిషన్, ఐసీడీఎస్ అధికారులు ముందుకొచ్చారు. 'విధి రాత.. తారుమారైన తలరాత..!' అనే శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 21న ప్రచురితమైన కథనాన్ని మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. కమిషన్ సభ్యురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి మంగళవారం సాయంత్రం ఉప్పులూరులోని బాధిత చిన్నారులు ఏలూరి లావణ్య, ఝాన్సీ, దాసుల వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు. ఐసీడీఎస్ ఆకివీడు సీడీపీవో సరస్వతి, మండల పర్యవేక్షకురాలు కరుణకుమారి, గ్రామ సర్పంచి యర్రా జయతిరుమల ప్రకాష్, ఎంపీటీసీ సభ్యుడు ఓదూరి రాంబాబు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సాయిరామ్‌తో పాటు ఇతర పెద్దలతో మాట్లాడారు. పదో తరగతి ఉత్తీర్ణురాలైన లావణ్యను తణుకులోని చిల్డ్రన్ హోమ్‌లో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించేలా, ఝాన్సీని అక్కడే 8వ తరగతి చదువుకునేలా చేర్పించి అన్నిసౌకర్యాలు ఉండేలా చూస్తామని తెలిపారు. దాసుని తణుకులోని బీసీ సంక్షేమ వసతి గృహంలో 6వ తరగతి చేర్పించనున్నట్లు చెప్పారు. విద్యతో పాటు వసతి, ఇతర సదుపాయాలు చిన్నారులకు కల్పిస్తామని వివరించి వారి నుంచి అంగీకార పత్రాలు తీసుకున్నట్లు రాజ్యలక్ష్మి, సీడీపీవో సరస్వతి వెల్లడించారు.

పంగిడిలో దారుణ హత్య



మతి స్థిమితం లేని వ్యక్తిగా చెబుతున్న నిందితుడు

కొవ్వూరు నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని పంగిడి గ్రామంలో స్వచ్ఛ భారత్‌లో గ్రీన్ అంబాసిడర్‌గా పనిచేస్తున్న వ్యక్తి మంగళవారం దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిన నాగేశ్వరరావు పంచాయతీలో ఒప్పంద ఉద్యోగిగా గత పదేళ్లగా పనిచేస్తున్నాడు. ఇటీవల అతను స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. మంగళవారం తెల్లవారు జామున తూర్పుచెరువు వద్ద బెంచీలపై ఒగుర్తు తెలియని వ్యక్తి కూర్చొని ఉండడంతో వాకింగ్ ట్రాక్‌పై వెళ్లే మహిళలు భయానికి లోనయ్యారు. దీంతో అక్కడే ఉన్న నాగేశ్వరరావుకు తెలపడంతో ఆ వ్యక్తిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని నాగేశ్వరరావు చెప్పాడు. అయినా వెళ్లక పోవడంతో మట్టిగడ్డ తీసుకుని గదమాయించాడు. దీంతో అతను నాగేశ్వరరావు చేతిలోని కర్రను తీసుకొని తలపై లెక్కలేకుండా కొడుతూనే ఉన్నాడు. దీనిని గమనించిన ఓ మహిళ వాకింగ్ చేస్తున్న మాజీ ఎంపీపీ పీకే.రంగారావు తదితరులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి జనం రావడంతో చేతిలోని కర్రను చెరువులో పడేసి నిందితుడు వెళ్లిపోయే ప్రయత్నం చేశాడు. గ్రామస్థులు అతనిని పట్టుకొని గ్రామీణ పోలీసులకు సమాచారం అందించారు. నాగేశ్వరరావు తల ఛిద్రమై ఉండడంతో స్థానిక వైద్యులు వచ్చి చూసి నాగేశ్వరరావు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. హత్య చేసిన వ్యక్తిని గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతను మతిస్థిమితంలేని వ్యక్తిగా కొందరు అనుమానిస్తున్నారు. పీకే.రంగారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శరత్ రాజ్ కుమార్ తెలిపారు.

ఏసీబీ వలలో నిడదవోలు ఆర్టీసీ డిపో మేనేజర్

రూ.5 వేల లంచం తీసుకుంటూ చిక్కిన వైనం



డిపో మేనేజర్ సుబ్బారావు నుంచి వివరాలు సేకరిస్తున్న ఏసీబీ అధికారులు

బస్టాండ్‌కూడలి(నిడదవోలు), న్యూస్‌టుడే: నిడదవోలు ఆర్టీసీ డిపో మేనేజర్ జీఎల్‌పీవీ సుబ్బారావు మంగళవారం సాయంత్రం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. దీనికి సంబంధించి అధికారులు తెలిపిన వివరాలు.. డిపో ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి చైతన్య జ్యోతి ప్రైవేట్ సంస్థ ద్వారా నలుగురు సిబ్బంది పని చేస్తున్నారు. మే, జూన్, జూలై నెలలకు సంబంధించి పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించాల్సిన బిల్లులు ఇచ్చేందుకు గుత్తేదారుడు కైలా రామకృష్ణారావును రూ.5 వేలు లంచం డిమాండ్ చేశారు. తాను అంత ఇవ్వలేనని గుత్తేదారుడు చెప్పినా.. బిల్లులు చెల్లించక పోవడంతో బాధితుడు ఈ నెల 21న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. మంగళవారం సాయంత్రం రామకృష్ణారావు రూ.5వేల లంచాన్ని డిపో మేనేజరు సుబ్బారావుకు ఇస్తుండగా అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం సుబ్బారావు ఇంట్లో కూడా దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ వి.గోపాలకృష్ణ, సీఐలు విల్సన్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌గా సుబ్బారావు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వివాదాలే చోటు చేసుకున్నాయి. కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనేక సందర్భాల్లో కార్మికులు ధర్నాలు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి.

వినియోగదారులకు మెరుగైన సేవలే ధ్యేయం

సిబ్బంది సమష్టి కృషి ఫలితమే సేవలకు శ్రీకారం

డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ మునిరామయ్య వెల్లడి



తపాలాశాఖ కార్యాలయంలో సీఎస్ఐ సేవలు ప్రారంభించి మాట్లాడుతున్న డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ మునిరామయ్య, అధికారులు

తాలూకాఫీసు రోడ్డు (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: తపాలాశాఖలో ఖాతాదారులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే ధ్యేయంగా సీఎస్ఐ (కోరు సిస్టమ్ ఇండిగ్రేషన్స్) విధానంలో సేవలు ప్రారంభించామని భీమవరం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కె.మునిరామయ్య మంగళవారం అన్నారు. భీమవరం ప్రధానశాఖ తపాలా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డివిజన్‌లోని భీమవరం, తణుకు, పాలకొల్లు పరిధిలోని అన్నిశాఖలలో సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగా జిల్లాలోనే ప్రప్రథమంగా ఈ సేవలు అందించగలిగామని ఆయన అన్నారు. కృషి చేసిన సిబ్బందిని అందరిని అభినందిస్తున్నాన్నారు. సభకు ప్రధానశాఖ పోస్టుమాస్టర్ జి.వి.సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడారు. పేపర్ రహితంగా సేవలు అందించేందుకు శ్రీకారం చేసినట్లు అయ్యిందన్నారు. ప్రస్తుతం ఖాతాదారులకు అవగాహన కలిగేందుకు ఓర్పుగా సిబ్బంది పనిచేయాలని కోరారు. సభలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి.అనిల్‌అంబేడ్కర్‌కుమార్, డివిజన్ కార్యాలయాధికారి జి.నాగేశ్వరరావు, డివిజన్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాసరావు, అధికారులు, యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరిహారం

తాడేపల్లి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో చనిపోయిన వారి కుటుంబాలకు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ప్రధాన కార్యాలయంలో పరిహారం అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా కేఆర్‌పురంలోని గిరిజన గురుకుల సంక్షేమ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది జూన్ 5వ తేదీన విద్యుదాఘాతంతో కళాశాల ప్రిన్సిపల్ రవికిరణ్‌తో పాటు ఇంటర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రకటించిన పరిహారం చెక్కులను గుంటూరు జిల్లా తాడేపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ కార్యదర్శి దేవర వాసు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నరహరి వరప్రసాద్ మంగళవారం అందజేశారు. ఈ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తేమ వీర్రాజుకు రూ.2 లక్షలు అందజేశారు.



పరిహారం చెక్కులు అందజేస్తున్న వరప్రసాద్

పదోతరగతి
సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.


ప్రతిభ

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?

రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^{\circ}4' - 37^{\circ}6'$ ఉత్తర అక్షాంశాలు, $68^{\circ}7' - 97^{\circ}25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS
General Awareness

Sovereign Gold Bonds issued by..

Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank 3) Muthoot Finance 4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August 4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices 3) recognized Stock Exchanges 4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts 4) Universities and Charitable Institutions 5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams 4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year 4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms 4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs 4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum 3) 8.50 % per annum 4) 4.50 % per annum 5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value 3) liability-to-value 4) loan-to-value 5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5% 3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016 3) 1 February 2014 4) 21 December 2015 5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore 2) Rs.5,000 crore 3) Rs.500 crore 4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- ✦ వ్యవధి: ఏడాది.
- ✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ✦ స్టైపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- ✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: ***31 ఆగస్టు***

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటీస్ - 80, టెక్నీషియన్ అప్రెంటీస్ - 59)
- ✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- ✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 32.
- ✦ రిజిస్ట్రార్ - 1.
- ✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- ✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- ✦ జూనియర్ ఇంజినీర్ - 3.
- ✦ స్టాఫ్ నర్స్ - 4
- ✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
- ✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..

www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
- ★ ఇస్రోలో అప్రెంటీస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15 సెప్టెంబరు*
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4 సెప్టెంబరు*

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 15116
- ✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- ✦ పట్వారీ - 140
- ✦ లీగల్ అసిస్టెంట్ - 13
- ✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ✦ ప్రైమరీ టీచర్ - 4366
- ✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- ✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- ✦ డ్రాయింగ్ టీచర్ - 295
- ✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- ✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- ✦ మ్యూజిక్ టీచర్ - 46
- ✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: ***15 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- ✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- ✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ✦ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.
- ✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- ✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
- ✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).
అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.
లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
- ✦ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.
- ✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- ✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ చివరి తేదీ: ***4 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 16
- ✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5
అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- ✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: ***31 ఆగస్టు***

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: 36
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: ***6 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ✦ సీట్ల సంఖ్య: 23.
- ✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- ✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- ✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

గెలుపే లక్ష్యం...


బ్యాడ్మింటన్ క్రీడలో తలపడుతున్న క్రీడాకారులు

రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాపోటీల్లో గెలుపే లక్ష్యంగా పోటీ పడుతున్నారు. విజయం కోసం ఒకరిపై ఒకరు బ్యాట్ ఝులిపించి ప్రత్యర్థికి గట్టి పోటీ ఇస్తున్నారు. ఎవరికి వారు తుది పోరుకు చేరుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. పాలకొల్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డాక్టర్ దగ్గుపాటి వెంకటేశ్వరరావు ఇండోర్ స్టేడియంలో గత రెండు రోజులుగా జరుగుతున్న బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. ఈ పోటీలకు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు కూడా హాజరయ్యారు. వీరిని మంగళవారం న్యూస్‌టుడే పలకరించగా వారి మనోభావాలు ఈవిధంగా వెలిబుచ్చారు.

లజపతి రాయ్‌పేట, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే:

క్రీడలతో మంచి భవిష్యత్తు:



విజయవాడ డీఆర్ఎంస్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్నాను. అంతర్జాతీయస్థాయిలో ఇప్పటి వరకు 20 సార్లు పాల్గొన్నాను. 2014 సంవత్సరంలో టాప్ 2 ర్యాంకులో ఉన్నాను. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచాను. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాను. క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంది. క్రీడాకోటాలో మంచి ఉద్యోగం సంపాదిస్తాను. - వి.గంగాధరరావు

వరల్డ్ నెంబర్-1 లక్ష్యం :



అంతర్జాతీయస్థాయిలో బ్యాడ్మింటన్‌లో నెంబర్-1గా నిలవాలనేది లక్ష్యం. వైజాగ్ శివ అకాడమిలో శిక్షణ పొందుతున్నాను. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాను. జాతీయస్థాయిలో అండర్-13 విభాగంలో రన్నర్‌గాను, అండర్-17 విభాగంలో ద్వితీయస్థానం కైవసం చేసుకున్నాను. జాతీయ స్థాయిలో 40కి పైగా పోటీల్లో పాల్గొన్నాను. - పి.నిషితవర్మ

తల్లిదండ్రుల కల నెరవేరుస్తా...



సైనానెహ్వాల్, సింధు, గుప్తాజ్వాల, సిరిల్‌వర్మ, అపర్ణాబాలన్, సిక్‌రెడ్డి, పి.తులసి వంటి భారతీయ క్రీడాకారులే నాకు ఆదర్శం. అంతర్జాతీయ క్రీడాకారిణిగా చూడాలనే నా తల్లిదండ్రుల ఆశయం నెరవేరుస్తాను. జాతీయస్థాయిలో 50 సార్లు పైగా ఆడాను. అండర్-15 దుర్గాపూర్ (పశ్చిమబెంగాల్) జరిగిన జాతీయస్థాయి పోటీల్లో విన్నర్‌గా నిలిచాను. అండర్-13లో గౌహతి (అస్సాం)లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో విన్నర్‌గాను, అండర్ -13 సింగిల్స్ విభాగంలో జాతీయస్థాయిలో బాగల్‌పూర్ (బీహార్) జరిగిన పోటీల్లో రన్నర్‌గా నిలిచాను. నెల్లూరులో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్నాను. - ఎ.అక్షిత

అంతర్జాతీయ క్రీడాకారిణిగా గుర్తింపు పొందుతా:



అంతర్జాతీయ క్రీడాకారిణిగా గుర్తింపు పొందడమే లక్ష్యం. హైదరాబాద్ గోపీచంద్ అకాడమిలో శిక్షణ పొందుతున్నాను. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. అంతర్జాతీయస్థాయి పోటీల్లో 3సార్లు రన్నర్‌గా నిలిచాను. జాతీయస్థాయిలో విజయవాడలో జరిగిన అండర్-13 విభాగంలో విన్నర్‌గా నిలిచాను. - ఎం.తనీష

ఆదాయపన్ను శాఖ అధికారినవుతా



జాతీయస్థాయిలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో చాలా విభాగాల్లో పాల్గొన్నాను. రాష్ట్రం తరఫున జూనియర్ విభాగంలో మూడేళ్లపాటు ఆడాను. హైదరాబాద్ గోపీచంద్ అకాడమిలో శిక్షణ పొందుతున్నాను. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో ఆడాలనేది కోరిక. ముఖ్యంగా ఆదాయపన్నుశాఖలో ఉద్యోగం సాధించాలనేది లక్ష్యం. - ఎస్.కె.గౌడ్

ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది



క్రీడలకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. పి.వి.సింధు షటిల్ బ్యాడ్మింటన్‌లో మెరవడంతో ఒక్కసారిగా బ్యాడ్మింటన్‌కు ఆదరణ పెరిగింది., బ్యాడ్మింటన్‌కు ఇప్పుడిప్పుడే పూర్వవైభవం చేకూరుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 20 వేల మంది రిజిష్టర్ ఆటగాళ్లు ఉన్నారు. వీరంతా ప్రైవేటు అకాడమీల ఆదరణతో శిక్షణ పొందుతున్నారు. ప్రతిభగల క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపడానికి పోటీలు నిర్వహిస్తున్నాం. పాలకొల్లు, భీమవరం, నరసాపురంలలో మంచి ప్రతిభ గల యువత ఉన్నారు. వీరికి తర్ఫీదునిస్తే భవిష్యత్తులో మంచి క్రీడాకారులను చూడవచ్చు. పాలకొల్లు , భీమవరం కాస్మో స్పోర్ట్స్‌క్లబ్‌లు వ్యాపార దృక్పథం పక్కన పెట్టి లక్షలాది రూపాయలు టోర్నమెంట్లు నిర్వహించడానికి వెచ్చిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడాకారులను పాలకొల్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్‌కాంప్లెక్స్ అందిస్తుంది. మరింతమంది ప్రతిభ గల క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయం.- కె.సిహెచ్.పున్నయ్యచౌదరి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి

క్రీడలే ఉద్యోగాన్నిప్పించాయి



క్రీడలకు మంచి భవిష్యత్తు ఉందని తెలిసేనాటికి నా వయస్సు 13 సంవత్సరాలు. నా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అప్పటి నుంచి కఠోర శిక్షణ తీసుకున్నాను. అంతర్జాతీయ క్రీడాకారుడుగా ఎదిగాను. ఇండియా తరఫున 5 సార్లు అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్నాను. 2014లో రష్యాలో జరిగిన అంతర్జాతీయ రైల్వేబ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో విన్నర్‌గా నిలిచాను. జాతీయస్థాయిలో అనేక బహుమతులు కైవసం చేసుకున్నాను. దక్షిణ మధ్యరైల్వేలో టీసీగా ఉద్యోగం చేస్తున్నాను. - కిరణ్‌కుమార్ బెహారా

రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు

కలెక్టర్ భాస్కర్


రహదారి భద్రత కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భాస్కర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గత నెలలో నిర్వహించిన తనిఖీల ద్వారా మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై 2,508 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై 45 బ్లాక్ స్పాట్స్‌ను, 204 హాట్ స్పాట్స్‌ను గుర్తించినట్లు చెప్పారు. జాతీయ రహదారిపై అనధికారికంగా వాహనాలు నిలిపేవారిపై ఐపీసీ 279 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హనుమాన్ జంక్షన్ నుంచి జిల్లా వైపు ఉన్న రహదారి విభాగాల్లో ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. గుండుగొలను నుంచి కొవ్వూరు వైపు భారీవాహనాల రాకపోకలను నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. రాజమహేంద్రవరం సమీపంలో దివాన్‌చెరువు నుంచి కొవ్వూరు వైపు వచ్చే వాహనాలను రావులపాలెం మీదుగా మళ్లించాలన్నారు. దీనికి అవసరమైన సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. జాతీయ రహదారిపై అవసరమైన ప్రాంతాల్లో లేజర్ గన్‌లతో కెమేరాలను ఏర్పాటుచేసి అతివేగంగా వాహనాలను నడిపేవారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలో జాతీయ రహదారికి పక్కగా లారీలను నిలుపుదల చేసేందుకు అనువుగా ప్రతి 50 కిలోమీటర్లకు ఒక ప్రాంతాన్ని గుర్తించాలన్నారు. రహదారి భద్రత నియమాలపై పుస్తకాలను ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. ఎస్పీ రవిప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కొంతమంది చోదకులు రాత్రి వేళల్లో రహదారిపై వాహనాలను నిలిపి నిద్రపోతున్నారని. ఇలాంటి వాటిని నియంత్రించే చర్యలు చేపట్టాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రవాణాశాఖ ఉప కమిషనరు సత్యనారాయణమూర్తి, ఆర్ అండ్ బీ ఎస్ఈ నిర్మల, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు నిర్ణీత ధరలు..

జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇష్టానుసారం ఇసుకను విక్రయించేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో 8 ప్రాంతాలకు ఆయా ర్యాంపుల నుంచి ఇసుకను రవాణా చేసేలా ధరలను నిర్ణయించినట్లు చెప్పారు. దీని కంటే అధిక మొత్తానికి ఇసుకను విక్రయించేవారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరు క్యూబిక్ మీటర్ల ఇసుక రవాణాకు సంబంధించి ర్యాంపు నుంచి ఏలూరుకు రూ.5,200, భీమవరానికి రూ.4,400, జంగారెడ్డిగూడేనికి రూ.4,400 చింతలపూడికి రూ.5,200, తణుకు, నల్లజర్ల, తాడేపల్లిగూడెం ప్రాంతాలకు రూ.3,000, హనుమాన్‌జంక్షన్‌కు రూ.5,400 చొప్పున ధరలను నిర్ణయించినట్లు వెల్లడించారు. జిల్లాలో ఆరు మైనింగ్ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు చెప్పినప్పటికీ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఏడీ మోహనరావు, ఏలూరు డీఎస్పీ జి.వెంకటేశ్వరరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

సాగునీటి విడుదల తగ్గింపు

నిడదవోలు, న్యూస్‌టుడే: జిల్లాలో కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యల్లో భాగంగా పశ్చిమడెల్టా కాలువలకు మంగళవారం సాయంత్రం నుంచి సాగునీటి విడుదలను తగ్గించారు. ఉదయం నుంచి 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, సాయంత్రం నుంచి 1000 క్యూసెక్కులు తగ్గించి 3000 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నారు. గోదావరి పరిధిలోని మూడు డెల్టాలకు మొత్తం 9400 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తుండగా వాటిలో పశ్చిమడెల్టాకు 3000 , తూర్పుడెల్టాకు 4500 , మధ్యడెల్టాకు 1900 క్యూసెక్కుల చొప్పున సాగునీటిని విడుదల చేస్తున్నారు. పశ్చిమడెల్టా పరిధిలోని ఏలూరు కాలువకు 693 , నరసాపురం కాలువకు 1534 , ఉండి కాలువకు 997 , జీఅండ్‌వి కాలువకు 489 , అత్తిలి కాలువకు 267 క్యూసెక్కుల చొప్పున సాగునీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా గోదావరికి వచ్చి చేరుతున్న వరద నీటిని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 2,50,895 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం ఆర్మ్ నుంచి 1,01,989 క్యూసెక్కులు, ర్యాలీ ఆర్మ్ నుంచి 60,077 క్యూసెక్కులు, మద్దూరు ఆర్మ్ నుంచి 33,319 క్యూసెక్కులు, విజ్జేశ్వరం ఆర్మ్ నుంచి 55,510 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

మద్యం కేసుల్లో 8 మంది అరెస్టు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: నాటుసారా, మద్యం అక్రమ విక్రయాలే లక్ష్యంగా ఎక్సైజ్‌శాఖ అధికారులు మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మందిపై కేసులు నమోదుచేసి 8 మందిని అరెస్టు చేసినట్లు ఆ శాఖ ఉప కమిషనర్ వైబీ భాస్కరరావు తెలిపారు. 160 లీటర్ల మద్యం, 16 లీటర్ల బీరు, 2 లీటర్ల సారా, 50 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వేలేరుపాడుకు చెందిన ఊకే సీతారాములు, కొత్తముప్పర్రుకు చెందిన మట్టా శ్రీనివాసరావు, ఏలూరు మండలం తంగెళ్లమూడికి చెందిన పిల్లా లక్ష్మణరావు, ఏలూరు మండలం పాలగూడేనికి చెందిన వీరవల్లి జోగేశ్వరరావు, చింతలపూడి మండలం పతంగులగూడేనికి చెందిన బూసతి లక్ష్మీ, మల్లుగుంటకు చెందిన వేముల ధర్మరాజు, కన్నాపురానికి చెందిన యెడ్ల మోసేసు, కృష్ణాపురానికి చెందిన ఉలుసు రామకృష్ణ, ఉల్లంపర్రుకు చెందిన కొంజేటి కేశవరావులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

రక్షిత మంచినీటి పథకాల ఆధునికీకరణకు చర్యలు

రూ.600 కోట్లతో ప్రతిపాదనలు

ఆర్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షక ఇంజినీర్ అమరేశ్వరరావు

మొగల్తూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి వ్యక్తికీ రోజుకు 100 లీటర్ల శుద్ధి జలం పంపిణీ చేసేందుకు వీలుగా రక్షిత మంచినీటి పథకాలను ఆధునికీకరించేందుకు ప్రభుత్వానికి రూ.600 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి పంపామని గ్రామీణ నీటి సరఫరా విభాగ పర్యవేక్షక ఇంజినీరు అమరేశ్వరరావు తెలిపారు. మంగళవారం కేపీపాలెం వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. స్వచ్ఛభారత్ లక్ష్య సాధనలో భాగంగా జల కాలుష్య నివారణ చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి పథకాల వద్దనున్న ఫిల్టర్‌బెడ్‌ల మరమ్మతులు, కాలువల వద్దనుంచి చెరువులకు నీటిని తోడేందుకు వీలుగా నూతన పైపులైన్లు, కొత్తగా ర్యాపిడ్‌శాండ్ ఫిల్టర్ల నిర్మాణం తదితర పనులు చేపట్టనున్నామని తెలిపారు. భవిష్యత్తులో వాటర్‌గ్రిడ్ పథకంలో భాగంగా గోదావరి జలాలను డెల్టా ప్రాంతంలోని తాగునీటి చెరువుల్లో నింపేందుకు వీలుగా నూతన పైపులైను ఏర్పాటుచేసేందుకు రూ.2,500 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఆయన వెంట ఆ శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సొంత కారు కిందపడి యువకుడి మృతి

కుంచనపల్లి (తాడేపల్లిగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి పరిధిలో 16వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రహదారి ప్రమాదంలో తోమండ్ర కృపాసాగర్ (23) మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా తూర్పులంకకు చెందిన తోమండ్ర రోశమ్మ, ఆమె కుమారుడు కృపాసాగర్, మరో మహిళ మండ్రు విజయకుమారిలు కలిసి విశాఖలో ఉన్న బంధువుల ఇంటికి ఇటీవల కారులో వెళ్లారు. అదే కారులో తిరిగి వస్తుండగా మంగళవారం తెల్లవారుజాము 2 గంటల సమయంలో కుంచనపల్లి వద్దకు వచ్చేసరికి డీజిల్ అయిపోయింది. దీంతో కారుని రోడ్డుపక్కన నిలుపుదల చేశారు. కృపాసాగర్ కిందికి దిగి మరో వాహనం కోసం ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో అటుగా వచ్చిన మరో వాహనం వెనుక నుంచి కారుని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందుకు వెళ్లి కృపాసాగర్‌పై నుంచి వెళ్లిపోవటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న అతడి తల్లి, మరో మహిళకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీనిపై మృతుడి తల్లి రోశమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై గ్రామీణ ఎస్సై బాదం శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.